జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 44 విశాఖపట్నం శనివారం 22 అక్టోబరు 2022 8 పేజీలు వెల : 5.00

# పోలీసులకు వీక్లీ ఆఫ్

## పోలీసుల కష్టం నాకు తెలుసు: సీఎం జగన్
## 6,511 పోస్టుల భర్తీతో వీక్లీ ఆఫ్ పక్కాగా అమలు
## 1.33 కోట్ల మహిళల ఫోన్లలో దిశ యాప్
## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో జగన్



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: దేశానికే ఏపీ పోలీసులు రోల్ మోడల్ గా నిలుస్తున్నారని, పోలీస్ సేవలు అత్యున్నత ప్రమాణాలతో ఉంటున్నాయని సీఎం జగన్ పేర్కొన్నారు. సాంకేతిక సాయంతో కీలక కేసులను తక్కువ సమయంలోనే ఛేధిస్తున్నారని కొనియాడారు. సమాజంలో దుష్టశక్తులను ఎదురిస్తున్నప్పుడు, శాంతి భద్రతలను కాపాడే విధుల్ని నిర్వహిస్తున్నప్పుడు ప్రాణాలు కూడా లెక్కచేయని మనందరి సైనికుడే మన పోలీసు సోదరుడు అని సీఎం జగన్ కొనియాడారు. మహిళలకు సంబంధించిన కేసుల పరిష్కారం కోసం గత ప్రభుత్వంలో తీసుకునే సమయం 160 రోజుల నుంచి 42 రోజులకు తగ్గించి పోలీస్ వ్యవస్థ మెరుగైన సేవలు అందిస్తోందని తెలిపారు. కేవలం 42 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి దోషులను న్యాయస్థానం ముందు నిలబెట్టే ఒక గొప్ప మార్పు రాష్ట్రంలో కనిపిస్తోందన్నారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం నాడు నిర్వహించిన పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల్లో సీఎం జగన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఏపీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విధి నిర్వహణలో అమరులైన పోలీస్ వీరులకు సీఎం జగన్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ప్రజల కోసం అమర వీరులైన పోలీసులు, త్యాగధనులైన పోలీస్ కుటుంబాలకు ప్రజల తరపున, ప్రభుత్వం తరపున సెల్యూట్ చేస్తున్నానన్నారు.

(మిగతా 2లో..)

# దేశానికి కాపాలదారు..

## భారత్-చైనా సరిహద్దులోని చివరి గ్రామాన్ని సందర్శించిన ప్రధాని మోదీ..



ఉత్తరాఖండ్ :ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఉత్తరాఖండ్‌లో పర్యటించారు. చార్‌థామ్ యాత్రలో బిజీబిజీగా గడిపారు ప్రధాని మోదీ. కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను సందర్శించారు. కేదార్‌నాథ్‌లో రుద్రాభిషేకం చేశారు మోదీ. భారత్ -చైనా సరిహద్దు లోని ఆఖరి గ్రామం మానాను సందర్శించారు ప్రధాని మోదీ. అనంతరం అక్కడి స్థానికులతో ఆయన ముచ్చటించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. కేదార్‌నాథ్, బద్రీనాథ్ దర్శనాలతో తన జీవితం ధన్యమయ్యిందన్నారు. భారతదేశంలోని చివరి గ్రామంగా పేరుగాంచిన మన గ్రామం, కానీ నాకు సరిహద్దులోని ప్రతి గ్రామం దేశంలోనే మొదటి గ్రామం అని అన్నారు. అంతే కాదు దేశానికి కాపలాదారు ఈ గ్రామం అని ప్రశంసించారు. బద్రీనాథ్, కేదార్‌నాథ్ క్షేత్రాలను మరింత వేగంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. ఈ దశాబ్ధం ఉత్తరాఖండ్ దశాబ్ధమని అన్నారు ప్రధాని మోదీ. బానిసత్వ మనసత్వం నుంచి దేశం బయటపడాల్సిన అవసరం ఉందన్నారు. యువత పుణ్యక్షేత్రాలను తప్పకుండా సందర్శించాలని సూచించారు.పీఎం మోదీ కార్మికుల నుంచి వారి స్థానిక రాష్ట్రాల ప్రయోజనాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి సమాచారాన్ని తీసుకున్నారు. అతను తన కోవిడ్ వ్యాక్సినేషన్ స్థితిని కూడా అడిగి తెలుసుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా దేశం బానిసత్వం పట్టిపీడిస్తోందని, దాని అభివృద్ధి పట్ల చాలా కాలంగా ద్వేషపూరిత భావన ఉందని ప్రధాని అన్నారు. విశ్వాస స్థలాలు. దీనికి కారణం మన సంస్కృతి పట్ల న్యూనతా భావమేనని అన్నారు. 21వ శతాబ్దపు అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి రెండు ప్రధాన స్తంభాలు ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. మొదటిది - మన వారసత్వం గురించి గర్విస్తుంది. రెండవది - అభివృద్ధికి ప్రతి ప్రయత్నం. అన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం ఉత్తరాఖండ్, దేశ విదేశాల్లోని ప్రతి భక్తుడిని నేను అభినందిస్తున్నాను.

(మిగతా 2లో..)

# రైతుల పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి:అమరావతి రైతుల పాదయాత్రలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. కోనసీమ జిల్లా పసలపూడి వద్ద రైతులు యాత్ర ప్రారంభించగానే పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నా రు. ఐడీ కార్డులు చూపించి ముందుకు సాగాలని చెప్పడంతో పోలీసులకు, రైతులకు మధ్య వాగ్వాదం.. తోపులాట చోటుచేసుకుంది.

# రైతుల పాదయాత్ర సజావుగా సాగాలి..

## ఆ బాధ్యత పోలీసులదే:ఏపీ హైకోర్టు



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: అమరావతి రైతులు చేపట్టిన పాదయాత్రకు పోటీగా ఇతరుల నిరసనకు తావులేకుండా పోలీసులే చూసుకోవాలని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది.రైతుల పాదయాత్రను అడ్డుకుంటున్నారం టూ అమరావతి పరిరక్షణ సమితి, రైతులు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం రెండు రోజుల పాటు విచారణ చేపట్టింది.పాదయాత్ర సజావుగా సాగాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంలో కోర్టు ముందు వివరాలు ఉంచాలని గురువారం న్యాయస్థానం సూచించిన నేపథ్యంలో కోర్టుకు ఇరుపక్షాలు వివరాలను సమర్పించాయి. (మిగతా 2లో..)

## ప్రతిపక్షాల కుట్రలను భగ్నం చేయాలి: సజ్జల



గుంటూరు:ప్రజాపాలన ప్రతినిధి: ప్రతిపక్షాల కుట్రలను భగ్నం చేయాలని, లేకపోతే రాష్ట్రం చీకట్లోకి వెళ్తుందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న దాష్టీకాలకు ముక్కుతాడు వేయాలన్నారు. సినిమా నటుడిని అడ్డుపెట్టుకొని టీడీపీ అధినేత చంద్రబాబు మభ్య పెడుతున్నారని ఎద్దేవాచేశారు. ఆ నటుడు తన అభిమానాన్ని తాకట్టు పెడుతున్నారని, ప్రజల దృష్టిమరల్చేందుకే ప్రతిపక్షాల అరాచకాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. అన్నిప్రాంతాల అభివృద్ధి కోసమే మూడు రాజధానులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల కన్నా ముందే వికేంద్రీకరణ పూర్తిచేస్తామని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు.

## పోలీసులకు సీఎం జగన్‌రెడ్డి టోపీ పెట్టారు: నారా లోకేష్



అమరావతిప్రజాపాలన ప్రతినిధి: : మోసపు హామీలతో పోలీసులకు సీఎం జగన్‌రెడ్డి టోపీ పెట్టారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. సమస్యల పరిష్కారం కోరిన కానిస్టేబుల్ ప్రకాష్?పై.. వేటు వేయ డం నియంత పాలనకు పరాకాష్ట అని పేర్కొన్నారు. ఏటా భర్తీ చేస్తామన్న 6 వేల పోస్టులు గాల్లోనే ఉన్నాయన్నారు. కొవిడ్ లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన పోలీసుల కుటుంబాలకు.. ఇస్తామన్న రూ.10 లక్షల ఆర్థిక సాయం ఒక్కరికైనా ఇచ్చారా? అని నారా లోకేష్ ప్రశ్నించారు. ఫిట్?మెంట్, సరెండర్ లీవ్స్, టీఏ, డీఏ, వీక్లీ ఆఫ్, జీపీఎఫ్ నగదు.. పోలీసు సంక్షేమ నిధులు ఏపీ సమయానికి అందడం లేదన్నారు.

# ఏపీలోని 105 మండలాలపై తుఫాన్ ప్రభావం..



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: భారత వాతావరణ శాఖ సూచనల ప్రకారం అండమాన్, ఆగ్నేయ బంగాళా ఖాతం పరిసర ప్రాంతాలలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ శనివారం తూర్పు మధ్య ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళా ఖాతంపై వాయుగుండం గా, ఆదివారంకు తీవ్రవాయు గుండంగా మారే అవకాశం ఉందని విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్ తెలిపారు. ఆ తదనంతరం ఇది సోమవారం (అక్టోబరు 24) నాటికి ఉత్తరం వైపుకు తిరిగి పశ్చిమ మధ్య ఆనుకుని ఉన్న తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుఫానుగా మారే అవకాశం ఉందని.. ఆ తర్వాత క్రమంగా ఈశాన్య దిశగా కదులుతూ అక్టోబర్ 25న ఒడిశా తీరాన్ని దాటి పశ్చిమ బెంగాల్ - బంగ్లాదేశ్ తీరాలు - సుందర్‌బన్ ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న అంచనా ప్రకారం ఈ తుఫాను ఆంధ్రప్రదేశ్ పై స్వల్ప ప్రభావం చూపుతుందని విపత్తుల సంస్థ ఎండి అంబేద్కర్ తెలిపారు. అయినప్పటికీ ముందస్తు చర్యల్లో భాగంగా కోస్తా జిల్లాల యంత్రాం గాన్ని, ప్రభావం ఉంటుందని భావిస్తున్న 105 మండలాల అధికా రులను తగిన చర్యలు తీసుకోవడా నికి సంసిద్ధత చేసినట్లు వివరించా రు. మత్స్యకారు లు బుధవారం వరకు వేటకు వెళ్ళరాదన్నారు. అత్యవసర సహా యం, తుఫాను సమాచారం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 1070, 18004250 101, 086323 77118 సంప్రదించాల న్నారు. ప్రజలు తుఫాను ప్రభావం బట్టి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మాస్టర్ కీ TV
అసెంబ్లీ నియోజకవర్గాల
ఆంధ్ర ప్రదేశ్ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యుడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు"
అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | ALLADI PUNNA RAO | 9440524478 | VIZAG-NORTH ASSEMBLY CONSTITUENCY |
| 2 | GURAJALA SRINIVAS | 9441503772 | BAPATLA ASSEMBLY CONSTITUENCY |
| 3 | GUDURU SEETHAMAHALAXMI | 9701488194 | VEMURU ASSEMBLY CONSTITUENCY |
| 4 | G.MANORANJAN | 9866377475 | VSP-SOUTH ASSEMBLY CONSTITUENCY |
| 5 | DR. PEDDAPALLI APPARAO | 9246616864 | CHODAVARAM ASSEMBLY CONSTITUENCY |
| 6 | DR. PM RAJU | 9948298328 | VIZAG- EAST ASSEMBLY CONSTITUENCY |
| 7 | N.SANDHYA | 7798832998 | BHIMLI ASSEMBLY CONSTITUENCY |
| 8 | VISWANATH.V | 7396969069 | NANDIGAMA ASSEMBLY CONSTITUENCY |
| 9 | P.VENKATA LAKSHMI | 7989397525 | CHANDRAGIRI ASSEMBLY CONSTITUENCY |
| 10 | SN.DR.M.VENKATESHWARA RAO | 9885111978 | VIZAG ASSEMBLY CONSTITUENCY |
| 11 | A. RAMADEVI | 9494153247 | PONNUR ASSEMBLY CONSTITUENCY |
| 12 | A.SREEDHAR | 9491664469 | TENALI ASSEMBLY CONSTITUENCY |
| 13 | I.SUBHAS CHANDRA BOSE | 8897415430 | ANAPARTHI ASSEMBLY CONSTITUENCY |
| 14 | PEDDAPALLI PARVATHI | 9246616864 | MADUGULA ASSEMBLY CONSTITUENCY |
| 15 | SMT. M SWARUPA RANI | 9948298328 | PENDURTHI ASSEMBLY CONSTITUENCY |
| 16 | K.VARAPRASADA RAO | 9440320562 | REPALLE ASSEMBLY CONSTITUENCY |
| 17 | Y.BHUPATHI RAO | 7893413727 | CHIRALA ASSEMBLY CONSTITUENCY |
| 18 | UNDAVALLI SRINIVASA RAO | 89853 63226 | ANNAKAPALLI ASSEMBLY CONSTITUENCY |
| 19 | P.PARAMASIVAN | 9440077239 | TIRUPATI ASSEMBLY CONSTITUENCY |
| 20 | M.RAJENDRA PRASAD | 99488 87983 | VIZAG - WEST ASSEMBLY CONSTITUENCY |

# పోలీసులకు వీక్లీ ఆఫ్

(మొదటి పేజీ తరువాయి)

గత ఏడాదిలో విధి నిర్వహణలో భాగంగా దేశవ్యాప్తంగా 261 మంది పోలీసులు అమరులైతే ఏపీ నుంచి పదకొండు మంది ఉన్నారని ప్రకటించారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ కుంటుంబాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీసులకు వీక్లీ ఆఫ్ పక్కాగా అమలు చేయాలని సీఎం జగన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. విధి నిర్వహణలో పోలీసులపై ఒత్తిడి తగ్గించేందుకే వీక్లీ ఆఫ్ వ్యవస్థ తెచ్చినట్లు వివరించారు. సిబ్బంది కొరత వల్ల పోలీస్ శాఖలో వీక్లీ ఆఫ్ అమలుకు ఇబ్బంది కలగకూడదని పోలీస్ శాఖలో 6,511 పోస్టుల భర్తీ ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. గత ప్రభుత్వం హయాంలో కేవలం 2,700 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని విమర్శించారు. హోంగార్డుల భర్తీలో రిజర్వేషన్ల ప్రక్రియకు శ్రీకారం చుడతామని ప్రటించారు. పోలీస్ సిబ్బంది సమస్యలన్నింటిని తప్పకుండా పరిష్కరిస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్నవారి కోసం నేరం జరగక ముందే అక్కడకి చేరుకుని రక్షించిన ఐదుగురు పోలీసుల తరుపున పోలీస్ శాఖకు ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత పురస్కారం వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డు ఇస్తున్నట్లు ప్రకటించారు.

**1.33 కోట్ల మహిళల చేతిలో దిశ యాప్**

మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న తమ ప్రభుత్వం ప్రత్యేకంగా అమల్లోకి తెచ్చిన దిశ యాప్ సత్ఫలితాలను ఇస్తోందని సీఎం జగన్ వివరించారు. ఆపదలో ఉన్న మహిళలకు అతి తక్కువ సమయంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వారి భద్రతకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మూడున్నరేళ్లలో పోలీస్ వ్యవస్థలో సంస్థాగత మార్పులు తెచ్చినట్లు వివరించారు. దిశా యాప్, దిశా పోలీస్ స్టేషన్లతో దేశానికే ఆదర్శంగా నిలిచి, మెరుగైన సేవలు అందిండం అందులో భాగమేనన్నారు. ఇప్పటిదాకా 1.33 కోట్ల మంది అక్క చెల్లెమ్మలు తమ ఫోన్లలో దిశా యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. ఈ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులతో ఇప్పటి వరకు 1,237 చోట్ల ఆపద జరగకముందే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. ఆపద జరిగిన తర్వాత కాకుండా జరగకముందే వాటిని నివారించే పరిస్థితులు తెచ్చినట్లు వివరించారు. అక్కచెల్లెమ్మల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ 16 వేల మంది మహిళా పోలీసులను గ్రామ, వార్డు సచివాలయాల్లో నియమించామన్నారు. మహిళలు, దళితులను పోలీస్ శాఖ రాష్ట్ర హోం మంత్రిగా నియమించి భద్రత ప్రాధాన్యత కోసం వెనకడుగు వేసేది లేదన్న సంకేతాలు రాజకీయాల్లో కొత్త ఒరవడిని తెచ్చినట్లు పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం జగన్ ప్రకటించారు.

## గ్రంధికి సోషల్ మీడియా కన్వీనర్ల కృతజ్ఞతలు



భీమవరం, అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి ఎప్పటికప్పుడు తీసుకెళ్లాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ సోషల్ మీడియా కన్వీనర్లకు సూచించారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ భీమవరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్లుగా నియమితులైన చాపాని శివగణేష్ , రామిశెట్టి జయసూర్య, పంజా సూర్యప్రకాష్, బుంగ కమల్, విజయ్, మురళిలు శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన పత్తి పంటకు ఎకరాకు 30వేలు, మిర్చి పంటకు ఎకరాకు 50 వేల రూపాయలు తక్షణ పరిహారంగా చెల్లించాలి



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. రాధాకృష్ణ రైతు సంఘం పలనాడు జిల్లా కార్యదర్శి ఏపూరిగోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో వర్షాలకు నష్టపోయిన మిర్చి పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్ర పరిధిలోని అధికారులు, గ్రామంలోని నష్టపోయిన పంటను వెంటనే పరిహారాన్ని లెక్కగట్టి రైతును ఆదుకునేందుకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రబీ సీజన్ కు సంబంధించి విత్తనాలు, ఎరువులను ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే కాలంలో రైతులతో కలిసి ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మండల రైతు సంఘం కార్యదర్శి మక్కపాటి నరసింహారావు తదితర రైతులు పాల్గొన్నారు

## వివేకా హత్యపై జగన్ రాజీనామా చేయాలి: తోట సీతారామలక్ష్మి



భీమవరం, అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) : దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వైయస్ వివేకానందరెడ్డి హత్యకేసు విచారణను ప్రక్క రాష్ట్రానికి బదిలీ చేయడంపై ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాజీనామా చేయాలని ప.గో.జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి డిమాండ్ చేశారు. తన సొంత బాబాయిని చంపిన హంతకులతో కుమ్మక్కయిన ముఖ్యమంత్రి హత్యకేసులోని సాక్షులకు, సీబీఐ అధికారులకు ఎదురవుతున్న బెదిరింపుల దృష్ట్యా నిష్పాక్షిక విచారణ, దర్యాప్తు జరగడంలేదని తన సొంతచెల్లి సునీతరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో రాష్ట్రంలో మహిళలకు శాంతి భద్రతలు కరువయ్యాయని విమర్శించారు. సీబీఐ చార్జిషీట్లో అవినాష్ రెడ్డి పేరు పేర్కొనడంపై తాడేపల్లి ప్యాలెస్ లో ప్రకంపనలు మొదలయ్యాయని అన్నారు. వైయస్ వివేకానందరెడ్డి హత్య జరిగి 43 నెలలు అయినా ఇంతవరకు నిందితులను పట్టుకోలేకపోవడం, కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి సహకరించకపోవడం, ముద్దాయిలకు ఏపీ పోలీస్ వ్యవస్థ అండగా నిలవడం వెనుక ముఖ్యమంత్రి జగన్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. తన బాబాయి హత్యపై సిబిఐ ఎంక్వైరీ కావాలని కోర్టుకు వెళ్లిన జగన్ తాను అధికారంలోకి వచ్చాక సిబిఐ ఎంక్వయిరీ అవసరంలేదని ముద్దాయిలను కాపాడుతూ అప్రూవర్ దస్తగిరిని అంతం చేయాలని కుట్ర పన్నుతున్నారని దస్తగిరి మీడియా ముందు భయాందోళన చెందడం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వివేకా హత్య అనంతరం జగన్ చంద్రబాబు, లోకేష్ ల గురించి తనసొంత మీడియాలో నారావారి రక్తచరిత్ర అని రాయించడం వాస్తవంకాదా అని ఆమె ప్రశ్నించారు. వైయస్ వివేకానంద కూతురు సునీత తనతండ్రి హత్యపై ముఖ్యమంత్రి జగన్ హస్తం ఉండవచ్చని అనుమానంతో కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయించడం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని త్వరలో జగన్ కి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని సీతారామలక్ష్మి అన్నారు.

## దేశానికి కాపాలదారు..

(మొదటి పేజీ తరువాయి)

గురువుల అనుగ్రహం నిలవాలని, బాబా కేదార్ ఆశీస్సులు నిలిచి ఉండాలని, బద్రీ విశాల్ ఆశీస్సులు నిలిచి ఉండాలని కోరుకుంటున్నాను. రోప్‌వే నిర్మాణంతో హేమాఖుండ్ సాహేబ్ దర్శనం సులువుగా చేసుకోవచ్చన్నారు ప్రధాని మోదీ. బద్రీనాథ్ మాస్టర్‌ప్లాన్ పనులపై కూడా ప్రధాని మోదీ సమీక్షించారు. ఆదిగురు శంకరాచార్యుల సమాధి స్థల్‌ను సందర్శించారు. 9.7 కిలోమీటర్ల పొడవైన గౌరీకుండ్–కేదార్‌నాథ్ రోప్‌వే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అక్కడ కూలీలతో ముచ్చటించారు. రూ.1267 కోట్ల బడ్జెట్‌తో రోప్‌వేను నిర్మిస్తున్నారు. చార్‌థామ్ ఆల్ వెదర్ హైవే నిర్మాణంతో ఉత్తరాఖండ్ ప్రజలకు చాలా మేలు జరుగుతుందని అన్నారు మోదీ. పర్యాటకులు ఏ సమస్య లేకుండా వేగంగా చార్‌థామ్‌ను సందర్శించే అవకాశం కలుగుతుందని అన్నారు.

## తేదేపా జిల్లా ఎస్.టి.సెల్ నియామకం



భీమవరం, అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ ఎస్టీ సెల్ కమిటీ నియామక జాబితాను జిల్లాపార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి శుక్రవారం ప్రకటించారు. తెలుగుదేశంపార్టీ షెడ్యూల్ ట్రైబ్ జిల్లా అధ్యక్షునిగా ఉండి నియోజకవర్గానికి చెందిన సాలా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా భీమవరం నియోజకవర్గానికి చెందిన బండి రాజేష్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా కూతాడ శ్రీనివాసరావు (పాలకొల్లు), ఏలుబుడి ఈశ్వరరావు (తణుకు) సాలా నాగబాబు (ఉండి), అధికార ప్రతినిధులుగా బండి సతీష్ (పాలకొల్లు), బండారు సత్యనారాయణ (ఉండి), భారత రాజు (భీమవరం), కావడ సుబ్బారావు (అచంట), కూతాడ పెద్ద సత్యనారాయణ (పాలకొల్లు), దేవర శాంతరాజు (అచంట) కార్యనిర్వాహక కార్యదర్శులుగా నల్లగొండ శ్రీను (అచంట), బండి శ్రీనివాస్ (నరసాపురం), బెల్లంకొండ నాని (అచంట), బండి వెంకటేశ్వరరావు (అచంట), మానుపాటి ఆంజనేయులు (అచంట), బండి ముత్యాలరావు (నరసాపురం), తోట రామకృష్ణ (పాలకొల్లు), కార్యదర్శులుగా బండి బుచ్చిబాబు (తాడేపల్లిగూడెం), గరికె రాజేశ్వరి (పాలకొల్లు), బెల్లంకొండ రాము (అచంట), భారత లక్ష్మణరావు (నరసాపురం), మానుపాటి మోసెను (అచంట), మానుపాటి ఏసు (అచంట), బండి అజయ్ కుమార్ (ఉండి), నియోజకవర్గ అధ్యక్షులుగా నల్లగొండ ఏసు (భీమవరం), బండి నాగరాజు (ఉండి), జల్లి ఏసు (పాలకొల్లు), మానుపాటి సత్తిబాబు (అచంట), ఏలుబుడి నరసన్న (తణుకు), ఏలుబుడి రమేష్ (నరసాపురం), మీడియా కోఆర్డినేటర్ గా కావడ కోటేశ్వరరావు (తాడేపల్లిగూడెం), సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా బండి సుబ్బారావు (ఉండి) మొత్తం 34 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కమిటీని ప్రకటించారు.

## భారత్ జోడోయాత్ర... నేను సైతం... అట్లూరి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి): భారత్ జోడో యాత్ర... నేను సైతం... అంటూ వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ అట్లూరి విజయ్ కుమార్ భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీతో పాల్గొని పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ మా నాయకుడు కాబోయే ఈ దేశ ప్రధాని దేశ సమైక్యతను కోరుతూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టే పాదయాత్ర లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో 14 నుంచి 21 వరకు జరిగిన పాదయాత్రలో నేను శాసన సభ్యుడిగా పోటీ చేసిన వినకొండ నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలు గురించి రాహుల్ గాంధీ తో చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఈ దేశంలో దళిత క్రైస్తవులును ఎస్సీ హోదా కల్పించాలని ఆరోజు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసిన విధంగా కొనసాగించాలని నా లిఖితపూర్వక విన్నపాన్ని అందించి రాహుల్ గాంధీ మద్దతును కోరడం జరిగింది, గౌరవ రాహుల్ గాంధీ నా విన్నపాన్ని పరిగణలోకి తీసుకొని సానుకూలంగా స్పందించడం జరిగింది, ప్రతి సమస్యను స్వయంగా తెలుసుకుంటున్నారు. భారత్ జోడో యాత్రలో నేను మరియు ఎంతోమంది యువత, నియోజకవర్గ కార్యకర్తలు వారి అడుగుజాడల్లో అట్లూరి విజయ్ కుమార్ బృందం పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## రైతుల పాదయాత్ర సజావుగా సాగాలి.

(మొదటి పేజీ తరువాయి)

ఇరువైపుల వాదనలు, వారు సమర్పించిన వివరాలను పరిశీలించిన న్యాయస్థానం ఇవాళ తీర్పు వెల్లడించింది. పాదయాత్రలో 600 మంది రైతులు మాత్రమే పాల్గొనాలని.. మద్దతు తెలిపేవారు రోడ్డుకు ఇరువైపుల ఉండి సంఘీభావం తెలపాలని పేర్కొంది. గతంలో పాదయాత్రలో పాల్గొనేందుకు ఏయే వాహనాలకు అనుమతి ఉందో అవి మాత్రమే ఉండాలని సూచించింది. రైతుల పాదయాత్ర సజావుగా జరిగేలా, వారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా పోలీసులే చర్యలు తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

గురువారం జరిగిన విచారణలో భాగంగా రైతుల తరఫు న్యాయవాది ఉన్నం మురళీధర్ వాదనలు వినిపిస్తూ.. రైతుల పాదయాత్ర రాజమహేంద్రవరంలోకి ప్రవేశించగానే చోటుచేసుకున్న పరిణామాలను కోర్టుకు వివరించారు. వైకాపా ఎంపీ భరత్ ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన తెలపడమే కాకుండా రైతులపైకి రాళ్లు, వాటర్ బాటిళ్లు విసిరి ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఆ పరిణామాలను కోర్టుకు వివరించారు. పాదయాత్రను అడ్డుకునేందుకు కావాలనే అలా చేశారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఎవరైనా నిరసనలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని.. అయితే వైకాపా శ్రేణులు, నేతలు ఎలాంటి అనుమతి లేకుండా రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారన్నారు. పాదయాత్ర సజావుగా సాగేలా పోలీసులు సహకరించేలా ఆదేశించాలని న్యాయస్థానాన్ని కోరారు. మరోవైపు పాదయాత్రలో రెచ్చగొట్టే విధంగా రైతులు వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

## సుందరమ్మ సత్రం భూములకు బహిరంగ వేలం పాట నిర్వహించాలి: డీ సి ఆఫీస్ ముట్టడి.కర్నాకుల

గోకవరం ప్రజా పాలన ప్రతినిధి అక్టోబర్ 21తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామంలో సుమారు 89 ఎకరాల సుందరమ్మ సత్రం భూమిని అక్కడ ఉన్న భూస్వాములు రాజకీయ,ఆర్థిక, సామాజిక అండదండలతో అక్రమంగా అనుభవిస్తున్నా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని,ఈ విషయంపై జిల్లా సర్వేయర్ తో సర్వే చేయించాలని, సుమారు 68 సంవత్సరాల నుండి అక్రమంగా అనుభవిస్తున్న భూమిపై 10 కోట్ల ఆదాయాన్ని రికవరీ చేయాలని, అలాగే భూస్వాములకు దన్ను కాస్తున్న ఎండోమెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కర్ణాటక వీరాంజనేయులు డిమాండ్ చేస్తూ శుక్రవారం రాజమహేంద్రవరం లో ధర్నా నిర్వహించడం జరిగింది. డిప్యూటీ కమిషనర్ ని కలిసి పరిస్థితులను వివరించడం జరిగింది బహిరంగ వేలం పాటలు 20 రోజుల్లో పెడతాను అన్న మీరు ఏం చేశారు అని ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. రమేష్,రాజబాబు, జిల్లా గౌరవ అధ్యక్షులు బాదంపూడి బాబురావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండా దుర్గారావు, జిల్లా నాయకులు కే సతీష్,పి.శ్రీకాంత్, నాయకులు సురేష్, గ్రామస్తులు గోలి ముసలయ్య, కత్తులు వెంకటేశులు ,రవణ, శ్రీకాంత్ ,అప్పలరాజు, ముసలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ సందర్భంగా రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థలు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఈరోజు ఆనందపురం మరియు భీమిలి పోలీస్ స్టేషన్ నందు మూడు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు దీనికి ముఖ్య అతిథులుగా ఏసిపి చుక్కా శ్రీనివాస్ భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ మూర్తి ఆనందపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు వేములవలస గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ రావ్ ఈ కార్యక్రమానికి విచ్చేసారు వీరిచే రక్తదానం చేసిన వారికి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు మరియు సర్టిఫికెట్స్ బహుకరణ చేశారు సేకరించి రక్తాన్ని చిన్నారుల కోసం బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో పిల్లలకి అందిస్తామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమానికి మాకు అన్నివిధాలుగా సహకరించిన ఎక్స్ %ూవీజ% ఛైర్మన్ కోరాడ నాగభూషణం గారికి ప్రత్యేక ధన్యవాదాలు ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దళాయి శివ ఈ రక్తదాన శిబిరం తో 18వది ఇప్పటివరకు ముఖ్యంగాతల సేమియా చిన్నారుల కోసం సకాలంలో బ్లడ్ బ్యాంకుల వారి సహకారంతో వారికి రక్తం అందిస్తున్నాం ఈ తల సేమియా పిల్లలకు డిసీస్ ఏమనగా ఈ పిల్లలకి రక్తహీనత లోపించి వీరిలో తెల్ల రక్త కణాలు ఒక్క సంఖ్య తరచూ తగ్గిపోవడం దీనివల్ల పిల్లలకి ఎదుగుదల తగ్గి అవస్థకు గురవుతారు ఈ వ్యాధి తల్లిదండ్రుల వల్లే పిల్లలకు సంక్రమిస్తుంది వివాహానికి ముందే స్త్రీ పురుషులు ఇద్దరు సి బి సి మరియు హెచ్ బి ఏ 2 పరీక్ష చేయించుకుంటే పుట్టే పిల్లలకు ఈ వ్యాధి సంక్రమించకుండా గుర్తించవచ్చు మా యొక్క సంస్థ ముఖ్య ఉద్దేశం ఏమనగా నెలలో రెండుసార్లు వీరికి తప్పకుండా రక్తం అందించాలి ఇప్పుడున్న సమయంలో కుటుంబ సభ్యులలో ఏదైనా కష్టం వస్తే రక్తం ఇవ్వాలంటే ఎవరూ ముందుకు రావడం లేదు. ఆ పిల్లల్ని ఆదుకోవాలని ఒకే ఒక ఉద్దేశంతో ఇప్పటివరకు మా సంస్థల ద్వారా పలు పలు బ్లడ్ బ్యాంక్ లకి 18 బ్లడ్ క్యాంప్స్ పెట్టి 682 యూనిట్లు సేకరించ బ్లడ్ బ్యాంకుల్లో డొనేషన్ చేయడం 117 మంది రక్తదానం చేశారు మా యొక్క సందేశం యువతకు ఏమనగా రక్తదానం అనేది ప్రతి మూడు నెలలకు ఒకసారి చేయడం వల్ల కొత్తరక్తకణాలు ఏర్పడి శరీరంలో ఏర్పడేటువంటి కొన్ని పదార్థాలు బయటికి పంపే ఒక ప్రక్రియ దీనిని ఒక అలవాటుగా మార్చుకొని ప్రమాదంలో ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సి వస్తే తప్పనిసరిగా యువత ముందుకు రావాలని ఆకాంక్షిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శివ వెంకట్ ముడసల శ్రీను అరవింద నవీన్ యుగంధర్ రాజశేఖర్ కోలా శ్రీను అరవింద్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు





**తిరుపతి పార్లమెంట్ సభ్యుడు ఎం.గురుమూర్తి , పోలీస్ సంస్మరణ సభలో పుష్పగుచ్ఛము ఉంచి చనిపోయిన పోలీసులకు నివాళులర్పించారు. వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరమశివణ్ పాల్గొన్నారు.**

## చీరాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ టిటిఎమ్ఏ ఎన్నికలలో ఓటమి



చీరాల, అక్టోబర్ 21, ప్రజాపాలన : ది టెక్స్టైల్స్ మర్చంట్స్ అసోసియేషన్ (టిటిఎమ్ఏ)2022-2024 సంవత్సరాలకు జరుగు కార్య నిర్వాహ కవర్గ ఎన్నికలలో ప్రస్తుత సెక్రటరీ, చీరాల ఛాంబర్ ఆఫ్‌కామర్స్ సెక్రెటరీ చిన్ని లీలాధర్‌రావు ఓటమిపాలయ్యారు ఇటీవల మహాత్మాగాంధీ హౌసింగ్ అభివృద్ధికమిటీ ఎంజిహెచ్ కాలనీ ఎన్నికలలో కూడా, లీలాధరరావు ఓటమిపాలవటం గమనార్హం. అధ్యంతం ఉత్కంఠభరితంగా ఆసక్తికరంగా సాగిన ఎన్నికలలో చివరనుండి ఆరవస్థానంలో ఓట్లను పొందటం గమనించాల్సినఅంశం. ఎన్నికలలో 239ఓట్లు పోలుకాగా, వి.శ్యాంప్రసాద్ 187ఓట్లు, వి.బ్రహ్మానందం 186ఓట్లు, అరవపల్లి లీలాధర్ 182ఓట్లు, సంకా రవికుమార్, కూనాల హరికృష్ణలు ఇరువురు 179 ఓట్లుపొంది, విజేతల వరుసలో నిలిచారు. తొలుత 25మంది కార్యనిర్వాహకవర్గ సభ్యులను ఎన్నుకొని, వారిలో నుండి అధ్యక్ష, కార్యద ర్శులను తదుపరి ఎన్నుకుంటారు. ఎంజీహెచ్.కాలనీ.ఎన్నికలలో ఓటమి పాలవడం, టిటిఎంఏ ఎన్నికలలో, కేవలం 133ఓట్లు మాత్రమే రావ టంపై,చీరాలప్రాంతంలోని పలు ప్రధానకూడళ్ళలో,ఇదే అంశంపై ఆర్యవైశ్యప్రముఖులు, రాజకీయవిశ్లేషకులు, స్థానికులు చర్చించుకుంటున్నా రు.ఓటమిపాలైన చిన్ని.లీలాధరరావు, ప్రస్తుతం చీరాల చాంబర్ఆఫ్‌కామర్స్ సెక్రటరీగా పనిచేస్తుండటమే కాకుండా, అధికారపార్టీలో ఎమ్మెల్యే వర్గంలో కీలకమైన వ్యక్తి కావటం విశేషం.రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండి కూడా, ఓటమిపాలవటం చర్చకు దారి తీసింది.

## నియోజవర్గ సోషల్ మీడియా.కో. కన్వీనర్ గా అనిల్ కుమార్ నియామకం



గోకవరం అక్టోబర్ 21:తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామానికి చెందిన అనిల్ కుమార్ నీ జగ్గంపేట నియోజక వర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ గా చింతల అనిల్ నియ మితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి వై యస్ అర్ సిపి అధినేత, జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్షతో పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీ పథకాలను,సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు సోషల్ మీడియా ద్వారా తెలియచేస్తూ అంకిత భావంతో పని చేయడం వలన వై యస్ ఆర్ సిపి అధిష్టానం నా శ్రమను గుర్తించి, శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ప్రోత్సాహంతో నన్ను జగ్గంపేట నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ గా నియమించారని ఆ పదవి అనేది ఒక బాధ్యత గా భావిస్తూ పార్టీ కార్యక్రమాలకు లోబడి మరింత కష్టపడి 2024 లో పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి, జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల చంటిబాబు లకు ఆయన కృతజ్ఞతలు తెలియ జేశారు.

## భారత్ జోడో యాత్రలో పాల్గొన్న జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి అక్టోబర్ 21: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మారోతి శివ గణేష్ భారత్ జోడి యాత్రలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 3500 కిలోమీటర్ల దూరం తలపెట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా క్షేత్ర గుడి నుండి తుంగభద్ర నది వరకు సాగుతున్న యాత్రలో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ మరియు కేంద్ర మాజీ మంత్రివర్యులు మల్లిపూడి మంగపతి పల్లం రాజు అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్ లతో కలిసి జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్, పిసిసి డెలిగేట్ మరియు జగ్గాంపేట మండల పార్టీ అధ్యక్షులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, గండేపల్లి మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ నక్క సత్యనారాయణ, జగ్గంపేట కాంగ్రెస్ బ్లాక్ వన్ అధ్యక్షులు చంద్రమౌళి వెంకటరత్నం అనే చిన్నారి, బ్లాక్ టు అధ్యక్షులు బొల్లం బాపిరాజు, రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ కాలపర్తి వీర వెంకటరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## తిరుపతిలో పర్యటించనున్న మానవ హక్కుల కమిషన్ చైర్మన్

తిరుపతి రూరల్ :రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ ఎం సీతారామమూర్తి అక్టోబర్ 22 నుంచి 26 వరకు తిరుపతి జిల్లాలో పర్యటించ ఉన్నారని తిరుపతి జిల్లా కలెక్టర్ కే వెంకటరమణారెడ్డి తెలియజేశారు, 22 వ మధ్యాహ్నం శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుని 23 శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు తర్వాత 24 ఉదయం కాణిపాక వరసిద్ధి వినాయకుని దర్శించుకుని తిరుగు ప్రయాణం తిరుమల చేరుకుంటారు అక్కడే బస్ చేస్తారు.

## దేశాయిపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



వేటపాలెం, అక్టోబర్ 21, ప్రజాపాలన : రాత్రనకా., పగలనకా.., అలుపెరుగక..., అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజల అభిమాన, ఆప్యాయతల నడుమ, నమయపాలనను సైతం అధిగమించి, వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు, గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తున్నారు. గత మూడు రోజులుగా,వేటపాలెం మండలం, దేశాయిపేట పంచాయితీ పరిధి లో, నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి, ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుంది. వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్ ఛార్జి కరణం వెంకటేష్ వెంట, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అభిమానం, ఆప్యాయతలు, అర్ధరాత్రిని మరిచిపోయేలా చేశాయా అన్నట్లుగా, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, అర్ధరాత్రి అయినా కొనసాగుతూనే ఉండటం విశేషం.

ప్రతి ఇంటికీ వెళ్ళి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఎవరైనా పొరపాటున ప్రభుత్వ సంక్షేమపథకాలు అందుకోలేని పక్షంలో, పథకాలు అందుకోవడంలో ఎదురైన సమస్యలను తెలుసుకుని, తక్షణ పరిష్కారమయ్యేలా, అధికారులతో అప్పటికప్పుడే అక్కడే మాట్లాడి, వాటిని పరిష్కరిస్తూ, గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శర్మ, డిఆర్‌డిఎ. ఎవియం.శ్రీనివాసులు, దేశాయిపేట మాజీ సర్పంచులు కట్టా గంగయ్య, లేళ్ల శ్రీధర్, మాజీ ఎంపిపి చల్లా జనార్దన్, వైసిపి నాయకులు బండికళ్ల నరేష్, బట్ట శ్రీనివాసరావు, దంతం మంతు, బొడ్డు సుబ్బారావు, కర్ణ ప్రసాద్, పిట్టు హనుమంత రెడ్డి, పాగనాటి సుధాకర్‌రెడ్డి, బీమవరపు శ్రీనివాసరెడ్డి, నంగు ప్రభాకర్ రెడ్డి, అందే కృష్ణ, చీరాల మండలఆర్‌బికె ఛైర్మన్ కావూరి రమణారెడ్డి, వేటపాలెం ఆర్‌బికె ఛైర్మన్ పల్ల ప్రోలు శ్రీనివాసరావు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పృద్వి చంద్ర మోహన్, రామన్న పేట మాజీ సర్పంచి బట్ట లీలానందప్రసాద్, జిడుగు మస్తాన్, గవిని వెంకట్రావు, నంగు ప్రభాకర్ రెడ్డి, బొమ్మిడి నాగరాజు, ఆవుల అశోక్, సజ్జా చంద్రశేఖర్, తలారి శ్రీను, సాయిల వాసుదేవ, రొండా భరత్, షకీల్, కజ్జి, ఖాదర్, హౌలే, జమ్మి ప్రసాద్ రెడ్డి, రాఘవ, అందే కృష్ణ, కరణం మురళి కృష్ణ, ఆసాది అంకాళ రెడ్డి, మాజీ ఎంపిటిసి పృధ్వి ధనుంజయ, కావూరి బాలాకోటిరెడ్డి, వాడరేవు మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ, రమేష్, యాతం క్రాంతి, వాసిమళ్ల బ్రదర్స్, బాంబే సురేష్, దేవర పల్లి నరేష్, గోసాల అశోక్, కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, మించాల సాంబశివరావు, బత్తుల అనిల్ కుమార్, కోడూరి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు., అండగా నేనున్నాను..



చీరాల, అక్టోబర్ 21, ప్రజాపాలన : అధైర్య పడవద్దు., అండగా నేనున్నాను.., అంటూ టిడిపి నాయకులకు, కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ,తెలుగుదేశంపార్టీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి యం.యం.కొండయ్య విస్తృతంగా నియోజకవర్గంలో పర్యటించారు.ఇటీవల కాలంలో ఇబ్బం దులకు గురై, అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న, టీడీపీ నాయకుల ఇళ్లకు వెళ్లి, వారిని వ్యక్తిగతంగా కలిసి పరామర్శించారు. అండగా ఉంటాను.., అధైర్యపడవద్దు అని, పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని, వారికి సూచించారు. చీరాల టౌన్ 14వ వార్డు, ఈపురు పాలెం గ్రామపంచాయతీ లోని సావరపాలెం, కావూరి వారి పాలెం తదితర నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలు ప్రాంతాలలోని, తెలుగుదేశం పార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, నియోజకవర్గ నాయకులతో, పార్టీ అధిష్టానం నిర్దేశించిన విషయాలపై, భవిష్యత్ కార్యచరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొండయ్య తనయుడు, టీడీపీ యువ నేత యం. గౌరీ అమర్నాథ్ కూడా పాల్గొని, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై, పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో, పెద్ద సంఖ్యలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి అరాచక పాలన ఇంకెన్నాళ్లో కొనసాగదు: యువ నేత డాక్టర్ కోడెల శివరాం ధ్వజం

సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: అధికారం ఎప్పుడూ ఎవరికీ శాశ్వతం కాదని ప్రజలు నాయకుల పై పెట్టుకునే నమ్మకమే ఎప్పటికైనా శాశ్వతమని ఆ ప్రజలే ఎప్పటికైనా నిజమైన పాలకులని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువ నేత డాక్టర్ కోడెల శివరాం ధ్వజ మెత్తారు. నియోజకవర్గం లోని సత్తెనపల్లి పట్టణం ఆరో వార్డు లోని తాపీ మేస్త్రి గా ఉన్న శ్రీనివాసరావు ఇల్లును అకారణంగా అక్రమంగా మున్సిపల్ అధికారులు కూల్చివేయడానీ యువ నేత డాక్టర్ కోడెల శివరాం ఖండించారు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న యువ నేత డాక్టర్ కోడెల శివరాం శుక్రవారం బాధితులు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా యువ నేత డాక్టర్ కోడెల శివరాం విలేకర్లతో మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ప్రస్తుతం వైసిపి అరాచక ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మంత్రి అంబటి రాంబాబు ఆదేశాలతో, ఆయన అండదండలతో అరాచకాలు సృష్టిస్తున్న స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రీనివాస రావు ఇంటిని దౌర్జన్యంగా కూల్చి వేసేలా ప్రేరేపించడం వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శనమన్నారు. సరైన అనుమతి పత్రాలు లేకుండా కట్టడాలు కొనసాగిస్తే మున్సిపల్ అధికారులు వారికి నోటీసులు జారీ చేయాలని కానీ కేవలం సత్తెనపల్లి పట్టణంలో మాత్రం నాయకులకి అధికారులకు ముడుపులు ఇవ్వలేదని, నాయకులకు నచ్చలేదని కక్షసాధింపు చర్యల్లో భాగంగా ఈ విధంగా పేదవారిని రోడ్డున పడవేయడం హేయమైన చర్య అని దీనిపై తప్పనిసరిగా న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని యువ నేత డాక్టర్ కోడెల శివరాం స్పష్టం చేశారు. అనంతరం బాధితులను పరామర్శించి తెలుగుదేశం పార్టీ వారికి అండగా నిలబడి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ నుండి పలువురి టిడిపిలోకి చేరిక

### సాదరంగా స్వాగతించిన జ్యోతుల నెహ్రూ



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 21: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామానికి చెందిన వైయస్సార్సీపి నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీ లోకి స్వాగతించారు. సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని దానికి నిదర్శనమే తెలుగుదేశం పార్టీలోకి చేరికలు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాదయాత్ర లభిస్తున్న ఆదరణ అని అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీలోకి ఎంతోమంది చేరబోతున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, గ్రామ టిడిపి నాయకులు కురుకూరి వీర వెంకట చౌదరి, నక్క కృష్ణ, తంగేళ్ల అప్పారావు, కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరులకు డా.చదలవాడ నివాళులు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి ): నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పోలీసు అమర వీరుల సంస్మరణ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసు అమరులకు నివాళు లర్పించారు.అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం చట్టాన్ని అమలు చేస్తూ,సమాజాన్ని సక్రమ మార్గంలో పెడుతున్నది పోలీసులేనని చెప్పారు.పోలీసు వృత్తి అనేక ఒత్తిడిలతో కూడుకున్నదని డా.చదలవాడ అన్నారు.వృత్తి ధర్మం కోసం కుటుంబాలను కూడా లెక్కచేయకుండా పోలీసులు పని చేస్తున్నారని చెప్పారు.కర్తవ్య నిర్వహణలో కొందరు తమ ప్రాణాలను కోల్పోవడం బాధాకరమని,వారి త్యాగాలు గొప్పవన్నారు.పోలీసు అమరుల కుటుంబాలను సరైన రీతిలో ఆదరించడం,గౌరవించుకోవడం మన విధి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము,రైతు కార్యదర్శి కడియం కోటి సుబ్బారావు, రొంపిచర్ల మండల ప్రధాన కార్యదర్శి పులుకురి జగ్గయ్య,రొంపిచర్ల మండల యువత అధ్యక్షుడు గాడిపర్తిసురేష్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి,కొల్లి వెంకటేశ్వర్లు,మైనార్టీ నాయకులు మీరవాలి, మాబు,ఉమ్మర్,మొహమ్మద్ రఫీ,బాషా,గడ్డం కరిముల్లా,పుల్లయ్య,రఫీ, దండ శివరామకృష్ణ, ఎస్సీ నాయకులు చితిరాల బాలు,బొడియ్య టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 22, అక్టోబరు 2022

## ముంచినా తేల్చినా ఆయనే!

బహుశా, మీరు ఉన్నత పాఠశాలలో ఉన్నప్పుడు మీ క్లాస్ లీడర్ కావాలని ఉబలాటపడి ఉంటారు. క్లాస్ లీడర్ కావడానికి మీతో పాటు ఇంకా పలువురు పోటీ పడే వుంటారు కదా. అయితే మీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లేదా తరగతి ఉపాధ్యాయుడు ఇష్టపడిన అభ్యర్థి మీరు కావచ్చు లేదా మీ తోటి విద్యార్థి కావచ్చు మాత్రమే గెలిచివుంటాడనే విషయం మీకు జ్ఞాపకముండే ఉంటుంది. చెప్పవచ్చిందేమిటంటే భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక కూడా ఒక పాఠశాల క్లాస్ లీడర్ పోటీ లాంటిదే!పాతతరం నాయకుడు మల్లికార్జున్ ఖర్గే పార్టీ అధిష్ఠాన వర్గ 'అనధికారిక అధికార' అభ్యర్థి అన్న విషయం కాంగ్రెస్ శ్రేణులకు తేటతెల్లమయిన క్షణమే జాతీయ కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు ఎవరో తేలిపోయింది. ఈ అంతర్గత ఎన్నికల్లో ఎప్పుడైనా విజేత ఒక్కడే- పార్టీ హై కమాండ్ కోరుకున్న నేత మాత్రమే. ఖర్గే ప్రత్యర్థి శశిథరూర్ నవ్యాధునికుడు. రూపు, తీరు విలక్షణమైనవి. మేధావి. భావ గరిమ, భాషా ఫణితి అనితరసాధ్యమైనవి. మరి ఈ సత్రకాయను కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం తమ అధినేతగా ఎలా అంగీకరిస్తుంది? అయితే ఇరవై రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో సోనియా గాంధీపై పోటీ పడిన జితేంద్ర ప్రసాదలా థరూర్ చిత్తుగా ఓడిపోలేదు. గణనీయమైన సంఖ్యలో ఓట్లు సాధించుకోవడం ఆయనకు నిజంగా ఒక సాంత్వన.మీడియా డార్లింగ్ అయిన శశిథరూర్ తనను తాను మార్పును సాధించగల అభ్యర్థిగా అభివర్ణించుకున్నారు. కాంగ్రెస్‌లో సర్వాంతర్యామి అయిన 'హై కమాండ్' సంస్కృతికి చరమగీతం పాడతానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాలను సమూలంగా సంస్కరించాలని, అన్ని స్థాయిలలోనూ ఎన్నికలు నిర్వహించి తీరాలని డిమాండ్ చేస్తూ 2020 ఆగస్టులో పార్టీ అధినేత్రికి పంపిన ఒక లేఖపై సంతకం చేసిన వారిలో థరూర్ కూడా ఉన్నారు. అసంతృప్తిని బాహాటంగా వ్యక్తం చేయడాన్ని 'తిరుగుబాటు' గా పరిగణించే కాంగ్రెస్‌లో థరూర్ సహజంగానే జి-23 (కాంగ్రెస్ ప్రథమ కుటుంబం ఆధిపత్యాన్ని సవాల్ చేసిన 23 మంది నాయకుల బృందం) తిరుగుబాటుదారుగా ముద్ర పడ్డారు. కనుకనే అధ్యక్ష పదవి ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేస్తూ కూడా 10, జనపథ్‌కు విశ్వాసపాత్రుడిగా ఉంటానని ప్రకటించారు. తద్వారా పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకై తనకు గాంధీల 'ఆమోదం' ఉందని సూచించారు. మరి అష్టపదుల వయోవృద్ధుడు మల్లికార్జున్ ఖర్గే సుదీర్ఘకాలంగా గాంధీలకు 'విధేయుడు'. కర్ణాటకకు చెందిన ఈ నాయకుడు గాంధీల 'ఆదేశాల'ను తుచ తప్పకుండా పాటించే 'రబ్బర్ స్టాంప్' అధ్యక్షుడు అవుతారని పార్టీ, పార్టీయేతర శ్రేణులు భావిస్తుండడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఖర్గే ప్రజా జీవిత చరిత్ర ఘనమైనది కాదని మీరు భావించనవసరం లేదు. కర్ణాటక అసెంబ్లీకి ఆయన వరుసగా తొమ్మిది పర్యాయాలు ఎన్నికయ్యారు. అయినా గాంధీలకు 'విధేయుడు' అన్న ఖ్యాతి లేదా అపకీర్తి ఒక సత్యాన్ని స్పష్టంగా సూచిస్తుంది : ఖర్గే ఎట్టి పరిస్థితులలోనూ గాంధీలకు సమాంతర అధికార కేంద్రం కాబోరు. కనుకనే 'ఢిల్లీ దర్బార్' (గాంధీ కుటుంబ సన్నిహితులు) కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడుగా ఖర్గే వైపు మొగ్గు చూపారు. ప్రజా బలం పూర్తిగా కొరవడిన రాజకీయవేత్తలే 'ఢిల్లీ దర్బార్'లో వెలుగొందుతున్నారనేది ఒక వాస్తవం. కాంగ్రెస్ పార్టీ ఒక మహోన్నత ప్రజాస్వామిక సంస్థ స్థాయి నుంచి ఒక కుటుంబ కంపెనీ స్థాయికి దిగజారిపోవడానికి ఈ దర్బారీయులే కారకులనేది కూడా విస్మరించలేము. కాంగ్రెస్ పతన క్రమం ఇందిరాగాంధీ ఆఖరి సంవత్సరాలలో ప్రారంభమయింది. ముఖ్యమంత్రులను న్యూఢిల్లీలోనే నిర్ణయించేవారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు, కాంగ్రెస్ శాసనసభా పక్షాలు న్యూఢిల్లీ ఎంపికను అంగీకరించేవి. సోనియాగాంధీ హయాం వచ్చే నాటికి కాంగ్రెస్‌లో కీలక పదవులలో ఉన్న వారిలో అత్యధికులు రాజ్యసభ సభ్యులు మాత్రమే. పార్టీకి ఓట్లు సాధించగల సామర్థ్యం పెద్దగా లేకపోయినప్పటికీ గణనీయమైన అధికారాలను వారు చెలాయిస్తుండే వారు. ఈ కారణంగానే గాంధీలపై జి-23 'తిరుగుబాటు' విఫలమయింది. ఆ మాటకొస్తే ఆ 'తిరుగుబాటుదారులు' సైతం పార్టీలోని దర్బారీ సంస్కృతి లబ్ధిదారులే. ఇక పార్టీలో పరిస్థితులు యథాతథంగా కాకుండా భిన్నంగా ఎలా ఉంటాయి? 1969 అనంతరం కాంగ్రెస్‌లో సంభవించిన చీలికలకు ప్రజాబలం ఉన్న నాయకులే ప్రధాన కారకులు. ఒక దేవరాజ్ అర్స్, ఒక శరద్ పవార్ తమ స్వరాష్ట్రాలలో తిరుగులేని నేతలుగా ఉండేవారు. విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ లాంటి నాయకులు సమాజంలో మౌలిక మార్పులకు కృషి చేశారు. ఇప్పుడు అలాంటి మార్పు సాధకులు ఎవరూ కాంగ్రెస్ పార్టీలో లేనే లేరు. కాంగ్రెస్‌లో ఉన్న ఒక సంభావ్య 'విప్లవకారుడు' రాహుల్ గాంధీ! ఇదొక విచిత్ర వాస్తవం. మరి ఆయన కాంగ్రెస్ సారథ్యాన్ని చేపట్టేందుకు విముఖంగా ఉన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ ఘోర పరాజయంతో పార్టీ అధ్యక్ష పదవికి ఆయన రాజీనామా చేశారు. ఎంత మంది కోరుతున్నా తిరిగి ఆ పదవి చేపట్టేందుకు ఆయన ససేమిరా అంటున్నారు. రాహుల్ నాయకత్వ శైలి అపసవ్యంగా ఉందని పలువురు పలు సందర్భాలలో విమర్శించారు. ఆ విమర్శలన్నీ సహేతుకమైనవే. 2013లో యూపీఏ ప్రభుత్వ ఆర్డినెన్స్‌ను ఆయన బహిరంగంగా చించివేశారు. 2018లో లోక్‌సభలో ప్రధాని మోదీని ఆయన ఆలింగనం చేసుకున్న తీరు కూడా ప్రజల హర్షామోదాలను పొందలేకపోయింది. నిర్లక్ష్యంగా వ్యవహరించడం, నిరాలోచనగా ప్రకటనలు చేయడం అయనకు పరిపాటిగా ఉంది. అయితే కాంగ్రెస్‌ను ప్రజాస్వామ్యీకరించాలని ఆయన ప్రగాఢంగా ఆకాంక్షిస్తున్నారు. ఈ విషయమై రాహుల్ మొదటి నుంచీ ఒక స్థిర వైఖరితో ఉన్నారు. ఆయన భావాలు కొన్ని విచిత్రమైనవి. ఉదాహరణకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను నిర్ణయించేందుకు అమెరికా తరహా 'ప్రైమరీ'లు నిర్వహించాలని ఆయన అభిప్రాయపడుతున్నారు. ఏమైనా గతకాలం వైఖరులు, విధానాలను విడనాడి పార్టీలో సత్వరమే అంతర్గత సంస్కరణలను అమలు పరచాలని రాహుల్ గట్టిగా భావిస్తున్నారు. బహుశా, ఈ కారణం వల్లే పార్టీ అధ్యక్ష ఎన్నికలలో ఏ విధంగానూ జోక్యం చేసుకునేందుకు ఆయన నిరాకరించారు. ఆ ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండి, భారత్ జోడో యాత్రపైనే తన దృష్టిని కేంద్రీకరించారు.అయితే రాహుల్ తన 'విప్లవాత్మక' సంకల్పాన్ని ఒక పటిష్ఠ కార్యాచరణ ప్రణాళికగా మార్చగలరా? విజేత ఎవరో ముందుగానే తెలిసిన అధ్యక్ష ఎన్నిక, ఆ మాటకొస్తే భారత్ జోడో యాత్ర పార్టీ పతనాన్ని అరికట్టలేవన్న వాస్తవాన్ని కాంగ్రెస్ శ్రేణులు గుర్తించాల్సిన అవసరమున్నది. జోడో యాత్రకు ప్రజల ప్రతిస్పందనను చూపిస్తున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి. అయితే డిజిటల్ మీడియా ప్రచారం పార్టీ విజయానికి చేసే దోహదం ఏమీ ఉండదనే సత్యాన్ని గుర్తించి తీరాలి. పార్టీని సంస్థాగతంగా పునర్వ్యవస్థీకరించి, పటిష్ఠపరచినప్పుడు మాత్రమే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆస్కారముంటుంది. గాంధీ కుటుంబేతర నేత ఒకరు కాంగ్రెస్ అధ్యక్షుడు అయినంత మాత్రాన పార్టీ పట్ల ప్రజల వైఖరి మారబోదు. పార్టీలో అన్ని స్థాయిలలోనూ స్థానిక నాయకత్వానికి సాధికారత కల్పించేందుకు చిత్తశుద్ధితో పూనుకోవాలి.

# బిజేపి లోకి బీసీల వరద

ఇటీవల బీజేపిలోకి బీసీ నాయకుల వలసలు పెరగుతున్నాయి. ఈటల రాజేందర్, తుల ఉమ చేరికతో బిజెపీలో ఉత్సాహం పెరిగింది. ఒక దశలో బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని కాబోయే ముఖ్య మంత్రి ఈటల రాజేందరేనని ప్రచారం వెల్లు వెత్తి సద్దునిగింది. మధ్యలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు చేరినపుడు ఒక మెరుపు మెరిసింది. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడుగా జనయాత్రలు పాదయాత్రలు పదే పదే ప్రభుత్వం పై విమర్శలు గుప్పిస్తూ టెంపో మేన్ టేన్ చేస్తున్నాడు. ఇంతలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపిలో చేరడానికి శాసన సభ్యత్వానికి రాజీనామా చేశాడు. కొందరి రాజకీయాలు ఖంగు తిన్నాయి. బిజేపి ఊపు పెరిగింది. మునుగోడు ఉప ఎన్నిక ముంచుకు రావడంతో మాజీ పార్లమెంటు సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ టిఆర్ ఎస్ కు రాజీనామా చేసి బిజేపి శంఖం ఊదాడు. మహా భారతంలో అరణ్య పర్వం, అజ్ఞాత విరాట పర్వం ముగిసి ఉత్తర గోగ్రహణం ప్రారంభమైంది. గోవులను మలుపుకున్న వారే విజేత. ఉద్యమ పర్వం ఉద్యోగ పర్వం అవమాన పర్వం అరణ్య పర్వం, అజ్ఞాత/

విరాట పర్వం ముగిసి బీసీలు వరుసగా బీజేపి పై ఆశలు పెంచుకుంటున్నారు. ఈటల రాజేందర్ చేరికతో బీజేపీలో బీసీలకు ఆశలు నమ్మకాలు పెరిగాయి. ఆ మాటకొస్తే బండి సంజయ్ యం పి కావడం తోపాటు రాష్ట్ర అధ్యక్షుడు కావడం, ధర్మపురి అరవింద్ కవితను ఓడించి యంపి కావడంతోనే సంచలనం మొదలైంది. ఇటీవల సీనియర్ నాయకుడు డాక్టర్ కె. లక్ష్మణ్ రాజ్య సభకు పంపడంతోపాటు కీలకమైన పోలిట్ బ్యూరో లోకి తీసుకున్నారు. అందరికన్నా ముందే జి. వివేక్ వెంకట స్వామి, డికె అరుణ, స్వామి గౌడ్ : బొడిగె శోభ బిజెపిలో చేరారు. ఇవన్నీ గమనించి త్వరలో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయనిపించింది. ఎవరైనా గెలుపుకోసం గెలిచేపార్టీలో టికెట్ ఇచ్చే పార్టీలోకి దూకుతారు గానీ అగ్గిలో దూకరు కదా! కొందరు బీయస్పీ బహుజన కుర్ర కారు సీతన అగ్గిలో దూకి పవిత్రతను నిరూపించుకో అన్నట్టు అందులో చేరుతరా? బీయస్పీలో చేరి బీసీల పట్ల కమిట్ మెంటు నిరూపించుకోవాలని ఉద్రేకంగా విమర్శించారు. ఆ ఉద్రేకం నాదాకా వచ్చింది. అక్కడికి బీయస్పీ బీసీలపార్టీ అయినట్టు! అది ఎస్సీల పార్టీగా బ్రాహ్మణులను గెలిపించుకొని అధికారంలోకి వచ్చి పుశ్యమిత్రుని చేతిలో అశోకుని వారసుడు బృహద్రథుడు హతమై బ్రహ్మణ శుంగవంశం మొదలైనట్టు సతీష్ మిశ్రాల చేతిలో కీలు బొమ్మయిపోయింది. ఎవరు కేసులఊబిలో పడగొట్టారోగానీ సోనియా గాంధీ, నరేంద్ర మోడీ అమిత్ షా కూడా అదే ఆయుధం ఉపయోగించడంతో బి జెపి సుశుప్తిలోకి పోయింది. అధికారంలోకి రాగలం అనే నమ్మకం కుదరకపోతే ఎవరూ పార్టీ చేరరు. మాజీ యం పి బూర నర్సయ్య గౌడ్ బీజేపీ లో చేరే విధంగా రాజకీయం మలుపు తిరిగిందంటే బి జేపీ అధికారంలోకి రానున్నదనే అర్థం. ఈటెల రాజేందర్ తో మొదలైన ఈ ట్రెండ్ అధికారం లోకి వచ్చే దాకా కొనసాగేటట్టే ఉంది.ఈటెల రాజేందర్ కు తెలంగాణ ఉద్యమ నేత , కె జయ శంకర్ శిష్యుడు ప్రొఫెసర్ వెంకట నారాయణ కు బండి సంజయ్ , జి వివేక్ , రాజ్యం సభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ , స్వామిగౌడ్ , బీజేపీ రూపంలో బీసీలు అధికారంలోకి వచ్చే దారి వేస్తున్నారు. ఒక కుర్రవాడు బూర నర్సయ్య గౌడు బీయస్పీలో చేరాలని చేరి బీసీ చైతన్యం నిరూపించుకోవాలని నాకు రాసిండు. %దీన్రా% పగిలి పోయిన పడవ. అవినీతి భారం తో మాయావతి యే ఆ పడవలో మునిగి పోతున్నదట! ఆమె ఒడ్డుకు చేరే కృషి చేయాలి. ఆమెకు చిత్తు శుద్ధి ఉంటే కాన్సీరాం తీర్గ తెలంగాణలో ఊరూరు తిరుగాలె. ప్రజలకు కార్యకర్తలకు ధైర్యం వస్తది. ఆమె కెసిఆర్ మీద పోటీ చేయాలి. లేదా నరేంద్ర మోడీ , అమిత్ షా పై పోటీ చేయాలి. ప్రదానమంత్రి వి పి సింగ్ మీద కాన్సీకాం పోటీ చేసి చూపించాడు గదా! తెలంగాణాకు రాకుండా ఇంట్లో ఉండకుండా మాయా వతి గారునరేంద్ర మోడీ అమిత్ షా, రాహుల్ గాంధీ తీరు మన రాష్ట్రంలో పర్యటిస్తూ అడిడిగితే ఓ అర్థం ఉంటుంది. .వాల్లు మాయావతి ని కలిసి ప్రచారానికి రప్పించుకోవాలి. అంతే గాని పిల్లకాయలు మాట్లాడడమేమిటి.

ఆర్ ఎస్ ప్రవీణ్ గారు బూర నర్సయ్య ను కలిసి మాట్లాడుమనండి. !

వచ్చే ఎన్నికల్లో అంతటి మనిషి దొరుకక పోతే బీయస్పీ తరపున బూర నర్సయ్య గౌడ్ పోటీ చేయాలి అని ఆమరణ నిరాహారదీక్ష చేయండి. వందమందితో ఆర్ ఎస్ . ప్రవీణ్ , మాయా వతి పోయి బూర నర్సయ్య గౌడ్ ను తమతో కలిసి రమ్మని చర్చలు చేసి ఆహ్వానించాలి. . రాజకీయాల్లో ఇలా పైస్థాయి లో చర్చలు జరుగుతాయి.మాయా వతి తెలంగాణ లో కాన్సీరాం తీరు ఊరూరా పర్యటన చేస్తే . చాలామంది చేరుతారు. ఎన్నికల రాజకీయాల్లో రోజు వారీ మార్పులు, మధ్యలోనే ప్రభుత్వాలు పడిపోయి కొత్త ప్రభిత్వాలు రావడం సహజం. ఓడిన మాయా వతి జయలలితలా తిరిగి గెలవవచ్చు.

బి జేపీలో బీసీలు అధికారం రావచ్చు అని ఆహ్వానిస్తే కొందరు పాత దోస్తులు తెగ బాధ పడి పోతున్నారు. మీరు ఇంతగా గిట్ల మారి పోతారనుకోలేదు సార్! అన్నారు. నిజానికి నేను డియంకే అన్నా జియంకే లా టి ఆర్ ఎస్ బీ టీం గా కలవండి అని రెండేళ్ల క్రితమే వ్యాలు రాసాను. బీసీ నాయకులకు తమ సామర్థ్యం పట్ల ధైర్యం కుదరలేదు. అందరు పార్టీలు మారవచ్చుగానీ బీసీల మారకూడదా? ఇదేమి వాదన? " నువ్వు మారితే నేను మారిన. నువ్వు మారినట్టే నేను కూడ మారిన. ఇద్దరం మారినం. నేనెపుడూ బీసీలవైపే. నువ్వే పార్టీలవైపు. నువ్వు ఏపార్టీలుంటే ఆపాట పాడుతావు . నేను అట్లగాదు బీసీలు ఎటుంటే నేను అటుంట! బీసీలకోసమే నీతోని దోస్తాన చేసిన. నువ్వు బీసీలను వదిలేసినవు. నేను నిన్ను వదిలేసిన. నాకు నీతీర్గ నా కుటుంబమంత రాజ్యాలేలాలని పని చేస్తలేను. నువ్వు నీ కోసం నీ పార్టీ కోసం, నీ కుటుంబం కోసం పని చేస్తున్నవు. నేను మంది కోసం జనం కోసం పని చేస్తున్న. మారింది నువ్వా? నేనా? " అన్నాను. ఈటల రాజేందర్, తుల ఉమ, బొడిగెశోభ, ప్రొ. కె వెంకటనారాయణ, టిఆర్ ఎస్ విఠల్, బూర నర్సయ్య బీజేపీలో చేరడం గురించి గింత ఘోరమా? అంటూ అసహనంగా ఊగిపోతున్నారు. వారికి ఎన్నో విధాల చెప్పి చూసి చివరకు వారి బలం ప్రాణం ఎక్కడుందో రహస్యం విప్పిన. " చూడు మిత్రమా! నువ్వు ఎన్ని సిద్ధాంతాలైనా చెప్పు. నీ బలం , నీ ప్రాణం ఆ సిద్ధాంతాల లో లేదు. నువ్వు ఏ పార్టీలో ఉన్నా నీ ప్రాణం, నీ బలం ఆ పార్టీలో లేదు. నువ్వు జనరల్ సీటు అడిగి చూడు. జనరల్ సీట్లో టికెట్ తెచ్చుకొని గెలిచి చూపించు. ఇది నీతో సాధ్యమా? నీ ప్రాణం , నీ బలం మీకు అంబేద్కర్ సాధించి పెట్టిన రిజర్వేషన్ లో ఉంది. అది ఉన్నంత కాలం నువ్వు ఎన్నయినా చెప్పగలవు. ఎవరినైనా అనగలవు. నాకు, మా వారికి ఆ అవకాశం లేదు. మేము సిద్ధాంతాల మీద కాకుండా జీవితం మీద నిలబడి మాట్లాడడం అనివార్యం. మీలా బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు వస్తే అపుడు మీలా ఎన్ని సిద్ధాంతాలైనా మాట్లాడుకోవచ్చు. మీ బలం మీరు చెప్పే మార్క్సిజం లో లేదు . మీరు చెప్పే బహుజనుల ఐక్యత అని చెప్పే , ఏ సిద్ధాంతం లో లేదు. అంబేద్కర్ మీ జనాభా దామాషా లో మీకు కల్పించిన రిజర్వేషన్ల నుంచి మీ ప్రాణం, బలం ఆవిర్భవించింది. ఆ బలాన్ని అంబేద్కరిజానికి వ్యతిరేకంగా మార్క్సిజం కోసం , మరో దానికోసం ఎక్కుపెడుతువ్నారు. . ఆ విషయం మీకు మీ తండ్రి చనిపోయాక తండ్రి లేని లోటు తెలుస్తుంది. బీసీల తండ్రి లేని అనాధలు. . ఎవరు ఏం పెడుతారో , ఏ పార్టీ అవకాశం ఇస్తుందో అని అడుక్కునే దుస్థితి. ఎదురు చూసే దుస్థితి.మది 1932 నుండి సిద్దాన్నం. మీ పార్టీల్లో అంబేద్కర్ సిద్ధాంతాలను స్వీకరించక పోగా, ప్రచారం చేయక పోగా, కనీసం వారి ఫోటోనైనా నీ పార్టీలో పెట్టుకోలేని కన్నతండ్రి కి ద్రోహం చేస్తున్న చరిత్ర మీది" అంటూ మరో కోణం ముందుకు వచ్చింది. పార్టీ ప్రయోజనం పై స్థాయి నాయకులు పొందుతారు. అందులో నాకే ప్రయోజనం అనేది ఆలోచించి పార్టీల్లో చేరుతారు. వీడుతారు. కొత్త సంఘటనలు సృష్టిస్తారు. ఇదిరాజకీయ గతి శీలత. ఇది తెలియని వారు రాజకీయాలు చెప్పడమే ఒక విషాదం.



బి ఎస్ రాములు
8331966987



### ఈ బక్కోడిని ఓడించడానికి కేంద్రం నుండి ఇంత మంది వస్తున్నారు - కెసిఆర్

కెసిఆర్ గారు మీకేమి సార్ దేశ్ కి నేత కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మీ నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారు, వందల మంది మేధావులు, సలహా దారులు, మతాల మధ్య చిచ్చు పెట్టె సలహా లిచ్చే పీకే, ప్రశ్నించే వాళ్ళని అక్రమ కేసులు పెట్టె పోలీస్ ప్రభుత్వ భూములు, దేవాదాయ - వక్ఫ్ భూముల ను మీ కుమారునికి - కూతురుకి - అల్లుడికి అప్పగించే రెవిన్యూ, అబద్దని నిజంగా - నిజాన్ని అబద్దంగా చూపించే ఈనాడు - నమస్తే తెలంగాణ మీకు అండగా ఉండగా భయమెందుకు సార్. మీరు అసలు తగ్గొద్దు మీ పుత్ర రత్ననికి రాష్ట్రన్ని మీ పుత్రికకు దేశాన్ని మీ అల్లుడికి ప్రాజెక్టులు మీకు టాబ్లెట్లు ఇచ్చే హ్యాపీ రావుకి లిక్కర్ కాంటాక్టు అప్పగించి ఢిల్లీలో దేశాన్ని ఉద్దరించే పని చేయండి.

సూర్య

## రాయడం, చదవడం, వినడం..!

ప్రతిపాఠశాలలో ప్రాథమిక స్థాయి తరగతుల విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించడానికి చదవడం, రాయడం ప్రక్రియలు ముఖ్య పాత్ర వహిస్తాయి. పుస్తక పఠనం, పరిశీలన, అవగాహన, క్రియేటివిటీ, ఆలోచనాత్మక అనుభవం వంటి విషయాలతో బాటు క్లిష్టమైన విషయాలను ఆకళింపు చేసుకోవడం చదవడం, రాయడం వల్లనే సాధ్యమౌతుందనేది వాస్తవం. అందుకు పాఠశాల యాజమాన్యాలు, తల్లి దండ్రులు కీలక బాధ్యత వహించాలి. కరోనా కార ణంగా ఆన్‌లైన్ విద్య వల్ల చదవడం, రాయడం సన్నగిల్లాయి. అంటే స్క్రీన్ చదువులు, అవసరమైన పాఠ్యంశాలపైనే దృష్టి సారించడం, ఆన్‌లైన్ పరీక్షల ద్వారా ప్రగతి మదింపు సర్వ సాధారణమై పిల్లలలో రాయడం పట్ల నిర్లక్ష్యం ఏర్పడింది. దీనివల్ల పాఠ్య ప్రణాళిక స్థాయి వరకే పిల్లల చదువును పరిమితం చేయడం జరుగుతోంది.అదనంగా గ్రంథాలయ పుస్తకాలు చదవడం, పాఠ్య ప్రణాళికకు మించి పరిజ్ఞానం కోసం జీవన నైపుణ్యాల మెరుగుదలను పెంపొందించే పుస్తక సామాగ్రి అందుబాటులో ఉండకపోవడం, ఒకవేళ ఉన్నా వినియోగంలో సమయాభావం, కరోనా కారణంగా పూర్తిగా దూరం కావడం... ఇవన్నీ వెరసి పిల్లల అభ్యసనకు అవరోధాలుగా తయారయ్యాయి. ఈ సంక్లిష్ట స్థితిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన రీడ్ కార్యక్రమం వల్ల దేశవ్యాప్తంగా ఒక చైతన్యం వచ్చినా ఆ ప్రయత్నం శాశ్వతత్వాన్ని అందుకోవడానికి- సమయం, పాఠశాల యాజమాన్యాల ప్రయత్నాలు, తల్లిదండ్రుల తోడ్పాటు అనుకున్న స్థాయిలో ప్రస్ఫుటం కాలేదు. ఇలా కారణాలేమైనప్పటికీ విద్యార్థులు తమ వయసు, తరగతి స్థాయి సామర్థ్యాలు సాధించడంలో బాగా వెనుకబడి ఉన్నారు. ఈ పరిస్థితుల వల్ల విద్యార్థులు ప్రాథమికోన్నత స్థాయికి చేరేనాటికి కనీస విద్యా సామర్థ్యాలు సాధించలేని పరిస్థితి ఇటు తల్లిదండ్రులకు, అటు పాఠశాల యాజమాన్యాలకు ఒక సవాలుగా మిగిలింది.పిల్లలు తరగతి వారీ విద్యా సామర్థ్యాలు సాధించడానికి భాషను రాయడం, చదవడం తప్పనిసరి. ఈ పునాదికి సరైన అవకాశాలు ఏర్పరచకపోతే విద్యార్థికి మనం తీవ్ర నష్టాన్ని కలిగించినట్టే. ఈ పరిస్థితులు చక్కదిద్దకుండా ఆంగ్ల మాధ్యమాన్ని తప్పనిసరి చేయడం, ఎంత ప్రాధాన్యమున్నప్పటికీ తగిన వ్యూహాలు, ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల పెంపు, ఆంగ్ల మాధ్యమ బోధనకు సుశిక్షితులైన ఉపాధ్యాయుల నియామకం వంటి కీలక విషయాల నిర్లక్ష్యం వల్ల మాతృ భాష అభ్యసనల సవాళ్లతో పాటు ఆంగ్ల మాధ్యమ సామర్థ్య సాధన మరొక సవాలుగా ఇటు విద్యార్థులకు, అటు ఉపాధ్యాయులకు పరిణమించింది. ఈ పరిస్థితులను అధిగమించడానికి పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలసికట్టుగా కృషి చేయాలి. అందుకు పిల్లలకు కావలసిన వస్తు సామాగ్రిని అంటే... లైబ్రరీ పుస్తకాలను అందుబాటులో ఉంచడం, రాయడం-చదవడం ప్రోత్సహించడం, పిల్లలకు చదవడం పట్ల ఆసక్తి కలిగేలా తరగతి గదిని తీర్చిదిద్దడం, తల్లిదండ్రులకు-పిల్లలకు వీటి పట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహించడం ద్వారా పిల్లల అభ్యసనలో తల్లిదండ్రుల పాత్రను పెంపొందించవచ్చు.పిల్లలు పుస్తకాలను ప్రత్యక్షంగా చదవడం, రాయడం, పదాలను, వాక్యాలను రాస్తూ వాటిని ఉచ్చరించడం, తరగతి గదిలో లేదా ఇంటి దగ్గర తగినన్ని కథల పుస్తకాలు, పోస్టర్లు, మ్యాగజైన్లు, వార్తా పత్రికలు, న్యూస్ లెటర్లు, బొమ్మలతో కూడిన వ్యాఖ్యానాలు, వివిధ విషయాలు తెలియపరిచే కరపత్రాల వంటి సామాగ్రి ద్వారా చదువుకోవాలనే వాతావరణం కల్పించడం ఎంతో అవసరం. ఈ వాతావరణం పిల్లలను అనుభవాత్మక అభ్యసన వైపు మళ్ళిస్తుంది. దీనివల్ల పిల్లలకు చదవాలి, నేర్చుకోవాలి- పరిశోధించి విషయ పరిజ్ఞానాన్ని గడించాలనే వాతావరణం ఏర్పడుతుంది. తద్వారా పఠనాశక్తి పెరిగి, పరిశోధనాత్మక అభ్యసన ఏర్పడుతుంది.పరిశోధనాత్మక జాతీయ విద్యా చట్టం-2005 చెప్పిన ప్రకారం పటిష్ఠమైన అభ్యసన సాధ్యమౌతుంది. ఈ పరిస్థితి ఆన్‌లైన్ పాఠాల వల్ల ఎంతమాత్రం సాధ్యం కాదు సరికదా, ఆన్ లైన్ విద్య వల్ల ఆచరణాత్మక అనుభవాత్మక విద్య కనుమరుగై పిల్లలు చదవడం, రాయడం, సంభాషించడం, భాషపట్ల పట్టు తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల పరీక్షల్లో చురుగ్గా రాయలేకపోవడం, రాయడంలో తప్పులు దొర్లడం, తద్వారా మార్కుల శాతం తగ్గడం వంటి పరిణామాలకు దారి తీసి, పిల్లల ప్రగతిపై ఎక్కువ ప్రభావం చూపవచ్చు. ఇప్పటికే మన విద్యార్థులు విద్యా సామర్థ్యాల్లో వెనుకబడి ఉన్నారని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. దీనికి తోడు కరోనా కారణంగా సుమారు రెండు సంవత్సరాలు ప్రత్యక్ష అభ్యసనకు నోచుకోని విద్యార్థుల పరిస్థితి మరింత క్లిష్టతరమైంది.విద్యార్థికి విజ్ఞానంతో పాటు రాయడం, చదవడం, వినడం, అవగాహన అనుభవాత్మక విద్యార్జన చాల ముఖ్యమని అందుకే (ఎల్ఎస్ఆర్‌డబ్ల్యూ) వినడం, మాట్లాడ్డం, చదవడం, రాయడం ప్రధానాంశంగా ప్రాథమిక విద్యా ప్రామాణికల పట్టికలో ప్రధానంగా సూచించారు. ఈ దిశగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టినప్పటికీ మాతృ భాషా విద్యలో పట్టు సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఆంగ్ల మాధ్యమానికి కూడా పటిష్ఠ వ్యూహాలను రచించి ముందుకు సాగాలి.

# ఆకలి అన్న వారికి అన్నం పెట్టడమే అన్నా క్యాంటీన్ లక్ష్యం..: యువ నేత డాక్టర్ కోడెల శివరాం



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: ఆకలి అన్నవారికి పట్టెడన్నం పెట్టాలనే నా తండ్రి ఆశయాలను కొనసాగించడమే తన లక్ష్యమని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువ నేత డాక్టర్ కోడెల శివరాం స్పష్టం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇస్కాన్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా జరుగుతున్న అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా శుక్రవారం నియోజకవర్గంలోని, సత్తెనపల్లి రూరల్ మండలం, దీపాలదిన్నెపాలెం లో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా జరిగినా అన్నదాన కార్యక్రమాన్ని యువ నేత డాక్టర్ కోడెల శివరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ నేత డాక్టర్ కోడెల శివరాం మాట్లాడుతూ పేదవాని కడుపు నింపే మహత్తర కార్యమే అన్న క్యాంటీన్ అని అటువంటి మంచి కార్యక్రమాన్ని కూడా రాజకీయ కోణంలో చూసిన జగన్ రెడ్డి రాష్ట్రంలో టిడిపి హయాంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు మూసివేయడం సిగ్గుచేటన్నారు. పేదవాని ఆకలి విలువ తెలిసిన తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, తన తండ్రి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాల మేరకు నిరుపేదలైన ప్రతి పేదవాడికి పట్టెడన్నం పెట్టాలనే మంచి ఉద్దేశంతో డాక్టర్ కోడెల శివప్రసాదరావు మొబైల్ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా ఆయా గ్రామాల్లోని ప్రతి ఒక నిరుపేద కి కడుపు నింపడం జరుగుతుందని, ఇందులో రాజకీయాలకు, పార్టీలకు, కులమతాలకు, అతీతంగా నాణ్యమైన రుచికరమైన భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో నిరుపేదలకు, రైతు కూలీలకు, చిన్నారులకు యువ నేత డాక్టర్ కోడెల శివరాం స్వయంగా వడ్డించి అన్నదానం చేయడమే కాక గ్రామస్థులతో కలిసి కూర్చొని భోజనం చేశారు. తమ అభిమాన నేత డాక్టర్ కోడెల శివరాం తమతో పాటు భోజనం చేయడం ఎంతో సంతోషం కలిగించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు: మేరుగునాగార్జున



బాపట్ల జిల్లా ప్రజాపాలన అక్టోబర్:21 : ఘనంగా రాష్ట్రంలో పోలీసుల సంక్షేమ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మేరుగు నాగార్జున వెల్లడించారు. శుక్రవారం బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు వ్యవస్థ బాగా పనిచేస్తుందన్నారు. భారత్ దేశంలో 1959వ సంవత్సరం లో జరిగిన సంఘటనలో మరణించిన పోలీసులకు గుర్తించుకోవడానికి అక్టోబర్21న పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు.ప్రజాస్వామ్య లో పోలీసు వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తు%శీ%దన్నారు. విధి నిర్వాహణలో నిబ్బద్ధతో పనిచేసి ప్రజల ప్రాణ,ఆస్తిని కాపాడతారన్నారు.పోలీసులు సాహసానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు.

## అమలాపురం ఎంపీ అనురాధకు వినతిపత్రం అందచేసిన 108 యూనియన్ నాయకులు



అల్లవరం: అక్టోబర్21 ప్రజాపాలన ప్రతినిధి. 108 కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ వారు మొగళ్లమూరులో అమలాపురం పార్లమెంట్ సభ్యులు శ్రీమతి చింతా అనురాధ కు 108 కాంట్రాక్టర్ల యూనియన్ శుక్రవారం వినతిపత్రం అందచేశారు.డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అత్యవసర వైద్య సేవలు (24/7) అందిస్తున్న 108 సిబ్బందికి కనీస వసతులతో కూడిన షెల్టర్ లు లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని, కొన్ని మండలాల్లో రూమ్ ఇచ్చినప్పటికి కనీస వసతులు అయిన మరుగుదొడ్లు లేకపోవడంతో అక్కడ పనిచేస్తున్న మహిళా సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున 108 సిబ్బందికి కనీస వసతులతో కూడిన రూమ్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీ అనూరాధ ను శుక్రవారం మధ్యాహ్నం 2గంటల సమయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వారి విజ్ఞప్తి పట్ల సానుకూలంగా ఎంపీ స్పందించారు. ఎంపీ అనూరాధ మాట్లాడుతూ.. సమస్యను గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 108 యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన నాయుడు కాలేజీ తగరపువలస లెక్చరర్స్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :తగరపువలస నాయుడు కాలేజ్ నందు లెక్చరర్ సాయి ఉదయ్ భాస్కర్ మరియు రామక్రిష్ణ ఇద్దరు కూడా కాలేజీ నందునే రక్తదానం చేశారు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బ్లడ్ క్యాంప్ ఆనందపురం నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నందున క్యాంప్ వద్దకు రాలేక పోతున్నము కాలేజీ నందుకు వస్తె ఇక్కడే రక్తదానం చేస్తాం అని చెప్పిన వెంటనే ఫౌండేషన్ సభ్యులు వెళ్లి రక్తదానం చేయించారు అలాగే కాలేజీ స్టూడెంట్స్ కి రక్తదానంపై అవగాహన సదస్సు కూడా చేసి పిల్లలకు వివరించారు .

## అమలాపురం ఎంపీ అనురాధకు వినతిపత్రం అందచేసిన108 యూనియన్ నాయకులు



అల్లవరం: అక్టోబర్21 ప్రజాపాలన ప్రతినిధి. 108 కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్మొగళ్ళమూరులో అమలాపురం పార్లమెంట్ సభ్యులు శ్రీమతి చింతా అనురాధ కు యూనియన్ సమస్యల పై శుక్రవారం మధ్యాహ్నం వినతిపత్రం అందచేశారు.డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అత్యవసర వైద్య సేవలు (24/7) అందిస్తున్న 108 సిబ్బందికి కనీస వసతులతో కూడిన షెల్టర్ లు లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని, కొన్ని మండలాల్లో రూమ్ ఇచ్చినప్పటికి కనీస వసతులు అయిన మరుగుదొడ్లు లేకపోవడంతో అక్కడ పనిచేస్తున్న మహిళా సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున 108 సిబ్బందికి కనీస వసతులతో కూడిన రూమ్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీ అనూరాధ ను శుక్రవారం మధ్యాహ్నం 2గంటల సమయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వారి విజ్ఞప్తి పట్ల సానుకూలంగా ఎంపీ స్పందించారు. ఎంపీ అనూరాధ మాట్లాడుతూ.. సమస్యను గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో 108 యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఇండియన్ కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలి

**ప్రజాబంధు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఓఫీల్**



పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి): ఇండియన్ కరెన్సీ పై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని ప్రజాబంధు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఓఫీల్ ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాదులో ఓఫీర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు మరియు ఇండియన్ ప్రజా బంధు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఓఫీల్ శుక్రవారం అంబేద్కర్ బొమ్మని ఇండియన్ కరెన్సీ మీద ముద్రించాలని డిమాండ్ ని స్వాగతిస్తూ ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థకు అధ్యక్షులు మరియు అంబేద్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షులు కాల్వ రవి చెస్తున్నటువంటి పోరాటానికి పూర్తి మద్దతును తెలిపారు. ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ బొమ్మని ముద్రించే విధంగా ఇండియన్ ప్రజాబంధు పార్టీ వ్యవస్థాపకులు అయినటువంటి ఓఫీర్ ఈ అంశానికి మద్దతుతో పాటు ఇది నెరవేరేవరకు ఈ కార్యక్రమంలో మేము కూడా కలిసి పోరాటం చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది . దీన్ని ఢిల్లీ వరకు తీసుకెళ్లి హెూంశాఖ మినిస్టర్ అమిత్షా కు అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ తోను వాళ్ళ దృష్టికి కూడా తీసుకెళ్లి ఇది పార్లమెంట్లో చట్టం చేసే విధంగా మేము కూడా కలిసి కాల్వ రవి తో పోరాటం చేస్తా అని హామీ ఇవ్వటం జరిగింద ని తెలిపారు. ఓఫిర్ మినిస్ట్రీస్ లో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాల్లో 29 రాష్ట్రాల్లో ఉన్నటువంటి మా అభిమానులు అంబేద్కర్ వాదులు అన్ని సంఘాలు కలిసి ఈ పోరాటం సాగిస్తామని కాల్వ రవి కి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ఎంఆర్పి యువసేన రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల దేవ , కాల్వ ఏసు పాదం , మద్దేల అరుణ్ , గుర్రాల దేవుని దయ , కల్యాణి , అందుకురి రోహిత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరులను స్మరించుకునే రోజుకు మహెూన్నత చరిత్ర

**ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి): పోలీసు అమరవీరులను స్మరించుకునే రోజుకు మహెూన్నత చరిత్రని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని నరసరావుపేట పట్టణంలోని జిల్లా క్రీడా మైదానంలో జరిగిన అమరవీరుల సంస్మరణ సభలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అమరులైన వారికి పుష్పాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులు జ్ఞాపికను అందజేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి , ఎస్పీ రవి శంకర్ రెడ్డి , జేసి శ్యామ్ సుందర్ , అడిషనల్ ఎస్పీ బిందు మాధవ్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అమరవీరులను స్మరించుకునే రోజుకు మహెూన్నత చరిత్ర ఉంది. 1959, అక్టోబరు 21.. అంటే సరిగ్గా 63 ఏళ్ల కిందట 'భారత్ %--% టిబెట్' సరిహద్దుల్లోని లడక్లోగల ఆక్సాయ్చిన్ వద్ద భారత్కు చెందిన కేంద్ర రిజర్వు పోలీసులు (సీఆర్పీఎఫ్) రక్షణలో ఉన్నారు. విపరీతమైన చలిలో 10 మంది సీఆర్పీఎఫ్ పోలీసులు విధులు నిర్వహిస్తుండగా, చైనా సైనికులు భారీ సంఖ్యలో మన దేశ సరిహద్దులోకి చొచ్చుకువచ్చారు. వారిని ఈ 10 మంది పోలీసులు ధైర్యంగా ఎదిరించారు. చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం అసువులు బాశారు. భారత దేశ రక్షణ కోసం పోలీసులు ప్రాణాలు వదిలిన తొలి సందర్భమది. ఇందుకుగాను అన్ని రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు 1960 జనవరి 9న సమావేశమయ్యారు. అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించాలని తీర్మానించారు. అప్పటి నుంచి దేశ వ్యాప్తంగా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నారు. అమర పోలీసుల త్యాగాన్ని స్మరించుకొని వారి కుటుంబాలకు సానుభూతిని, సహకారాన్ని ప్రకటించి వారికి ఘనమైన నివాళులర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవ లను యస్.సి.లు గా గుర్తించాలి: యన్.సి.డి.యస్




.గుంటూరు:-భారత దేశం లో వున్న దళిత క్రైస్తవ లను యస్.సి.లు గా గుర్తించాలని గత దశాబ్దంన్నర కాలంగా సుప్రీమ్ కోర్టు లో పోరాడు తున్నామని..దానిఫలితంగా సుప్రీమ్ కోర్టు విచారణ జరిపి దీని మిద త్వరిత గతిన ఒక నివేదిక ఇవ్వాలి అని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశించిదని కాథలిక్ ఫాదర్ బోస్కో తెలిపారు...శుకిరవారం గుంటూరు లోని ఎ.సి.కళాశాలలో యన్.సి.డి.సి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కర్రా.హానోక్ బెంజిమెన్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఫాదర్ బోస్కో మాట్లాడుతూ ఇప్పుడు వున్న ప్రభుత్వ పాలకులు మనకు మేలు చేస్తారని నమ్మకం లేదని తెయచేసారు..కోర్టు లలో పోరాడాలంటే లక్షలాది రూపాయలు ఖర్చుతో కూడుకుని వున్నదని,,పేద దళిత క్రైస్తవ ప్రజలు ఎక్కడ నుండి తేగలరని ఆవేదన వ్యక్తం చేసారు...ఈ సమస్యను సాంఘిక ఉద్యమంగా చేయాంటే అమాయక దళిత క్రైస్తవ లు ఇబ్బంది పడతారని తెలియ చేసారు...ఈ కార్యక్రమం లో డయాసిస్ చాన్సలర్ ఫాదర్ మద్దు.బాలస్వామి మాట్లాడుతూ..ఈ దేశంలో కులం ఆధారంగా సామాజిక హెూదా కల్పించాలి కాని మతం ఆధారంగా కల్పించ కూడదని,,రాజ్యాంగం లో రిజర్వేషన్లు కులం ఆధారంగానే కల్పించ బడ్డాయని,,సామాజిక అసమానతలు కు గురి అవుతున్న కొన్ని కులాలకు రిజర్వేషన్లు ఏర్పరచ బడ్డాయని..దానిని బట్టి వారికి సామాజిక హెూదా కల్పించాలని కోరారు..ఈ దేశంలో కోట్లాదిమంది క్రస్తవు లు వున్నారని వారిలో ఏ కులం వారు మతం మారినా వారి సామాజిక హెూదా మారడం లేదని,,ఒక్క యస్.సి.లు గా పరిగణించ బడ్డ కులాలు వారు మారితేనే వారి సామాజిక హెూదా మారుస్తున్నారని తెలియ చేసారు.....క్రిస్టియన్ మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ మనోరంజని మాట్లాడుతూ మతం అనేది మనస్సుకు సంబందించి నది దానిని ఎవరూ మనసు లో నుండి తీసివేయలేరని,,ఈ ఆంధ్రప్రదేశ్ లో క్రైస్తవ లకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి నందు వలన క్రైస్తవ ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వుంటుందని తెలియ చేసారు......ఈ కార్యక్రమం లో క్రైస్తవ నాయకులు,ప్రజా, దళిత సంఘాలు,, విద్యార్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గుంటూరు జిల్లా శాఖ కార్యక్రమాలలో మరో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం



గుంటూరు:-జిల్లాలోని పేద కిడ్నీరోగులు నెలకు రెండు సార్లు డయాలిసిస్ చేయించుకోవలసిన పరిస్థితి వుందని అందు వలన వారి సహాయార్ధం స్థానిక సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ నందు రెడ్ క్రాస్ మరియు రోటరి వారు సంయుక్తంగా డయాలిసిస్ సెంటర్ ను ప్రారంభించి నట్లు రెడ్ క్రాస్ ఛైర్మన్ శ్రీ వడ్లమాను .రవి,వైస్ చైర్మన్ శ్రీ రామచంద్ర రాజు,తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో పేద రోగులకు డయాలిసిస్ చేయించుకోవాలి అనే ఉద్దేశం తో ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



కంచిచర్ల అక్టోబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి: మండలపరిధిలోని గని ఆత్కూరు వీరులపాడు మండలం నరసింహారావు పాలెం గ్రామాలలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మో హ న్ రావు ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మె రుగైన వైద్య సేవలు అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని తీసుకున్నామని తెలిపారు.విలేజ్ హెల్త్ క్లీనిక్ లు ద్వారా ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని. మొత్తం వ్యాప్తంగా 10 0032 వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసి ఒ క్కో క్లినిక్ ద్వారా 2వేలమంది ప్రజలకు వైద్యాసేవలు అందిచటం జరుగుతుంది అని , ఈ క్లినిక్ ల ద్వారా 14 రకాల డయాగ్నోస్టిక్ రాపిడ్ కిట్స్ మరియు 67 ర కాల మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈకార్యక్రమంలో పీహెచ్సి డాక్టర్ లు, ప్రజా ప్రతిని ధులు, ఏ.ఎన్.ఎమ్ లు స్థానిక పార్టీ నాయకులు కా ర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు నూతన ఆరోగ్య భీమా పాలసీ

**స్వాగతించిన ఆంధ్రరాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జి.445**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 21 ( ప్రజా పాలన ప్రతినిధి): విద్యుత్ ఉద్యోగులకి సంబంధించిన మెడికల్ క్లెయిమ్ లో ఉద్యోగులు ఎదుర్కొంటున్నసమస్యలు దృష్టిలో పెట్టుకొని నూతన ఆరోగ్య భీమా పాలసీ విధి విధానాలు గురించి సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఛైర్మన్ మరియూ మేనేజింగ్ డైరెక్టర్ పద్మ జనార్ధన్ రెడ్డి మరియూ డైరెక్టర్ టెక్నికల్ బి. జయభారత్ రావుల అధ్యక్షతన విజయవాడలో జరిగిన సమావేశంలో ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ డిస్కమ్ ప్రెసిడెంట్ ఆర్. బంగారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైర్మన్ గారు ఉద్యోగుల మారియూ వారి వారి కుటుంబసభ్యుల ఆరోగ్య రీత్యా నూతన ఆరోగ్య పాలసీ ని 1రూపొందించి దీనిని ఓపెన్ బిడ్డింగ్ ద్వారానే ఏజెన్సీ కి ఇవ్వడం జరుగుతుంది అని, ఒక సంవత్సరం కాలం లో పది లక్షల వరకు నగదు రహిత మెడికల్ ట్రీట్మెంట్ ఉంటుంది అని, అదేకాకుండా ప్రస్తుతం ఎదుర్కొంటున్న బిల్లు ల క్లెయిమ్ విషయం లాంటి అవాంతరాలు లేకుండా కార్డు ద్వార ఎక్కువ సదుపాయాలు ఉన్న సూపర్ స్పెషాలిటీ లాంటి హాస్పిటల్స్ లో కూడా వైద్యం చేపించుకోవచ్చు అని,ఉద్యోగుల కు మెడికల్ క్యాంపులు కూడా నిర్వహించటం, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలిపారు అని పేర్కొన్నారు, మా యూనియన్ తరుపున దీనిని స్వాగతించటం జరిగింది అని, ఇదే విధానాన్ని అన్ని డిస్కమ్ ఉద్యోగుల కి అందుబాటులో ఉండే విధంగా నిర్ణయం తీసుకోవాలని చైర్మన్ కి సూచి0చటం జరిగింది అని పేర్కొన్నారు అనంతరం డైరెక్టర్ టెక్నికల్ బి.జయభారత్ రావు ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అని యూనియన్ డిస్కమ్ ప్రెసిడెంట్ ఆర్. బంగారయ్య పేర్కొన్నారు.

# పోలీస్ అమరవీరుడా నీకు వందనం...నీ అనిర్వచనీయ త్యాగాన్ని మరువం: పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి)పోలీస్ అమరవీరుడా నీకు వందనం...నీ నిర్వచనీయ త్యాగాన్ని మరువలేమని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ అన్నారు. శుక్రవారం పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శివశంకర్ లోతేటి ఐఏఎస్ ముఖ్యఅతిథిగా,స్థానిక ఎమ్మెల్యే గోపి రెడ్డి.శ్రీనివాస రెడ్డి విశిష్టాతిథిగా జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని స్థానిక మునిసిపల్ క్రీడా మైదానం నందు పోలీస్ అమరవీరుల దినం - 2022 ను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాల గురించి ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు.విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుంటూ,అక్టోబర్ 21 తేదీని అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరువుకుంటున్నాం అని అన్నారు. సమాజ హితం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తూ,అసాంఘిక శక్తుల అణచివేతలో అసువులు బాసి,వీరమరణం పొందిన పోలీస్ యోధుల త్యాగాలు వెలకట్టలేనివి,మన రేపటి కోసం - నాటి వారి ప్రాణత్యాగం వర్ణించలేనిదని, సమాజంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా అసాంఘిక శక్తులను అణచివేసే విధినిర్వహణలోను మృత్యువును నవ్వుతూ ఆహ్వానించి,అసువులు బాసి అమరులైన పోలీసులకు చావు చివరి మజిలీ కాదని,జనం గుండెల్లో ఎప్పటికి నిలచి ఉంటారని వ్యాన్,ఉమేష్ చంద్ర,కృష్ణ ప్రసాద్,పరదేసి నాయుడు వంటి పోలీస్ అధికారులు నిరూపించారు. ప్రజల ఆపద సమయాలలో అయినవారికంటే ముందు గుర్తొచ్చే వారే పోలీసులు అని అన్నారు. పోలీసులంతా ఒక కుటుంబం,మా పోలీస్ కుటుంబంలో ఒక్కరిని కోల్పోయిన మాకు ఎంతో బాధగా ఉంటుంది,కానీ ప్రజా రక్షణ కొరకు వీర మరణం పొందినందుకు అత్యంత గర్వంగా ఉంటుందని అన్నారు.అమరవీరుల కుటుంబాల కు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది... అమరవీరుల ను తిరిగి తీసుకురాలేము కానీ వారు చేసిన సేవల్ని స్మరించుకుంటూ భావితరాలకు ఆదర్శంగా నిలువగలం అని అన్నారు. ప్రజా రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించడానికైనా వెనుకంజ వేయని వ్యక్తి పోలీస్.వారి త్యాగఫలితము వల్లనే నేడు మనం ఏ భయాలు లేకుండా సంతోషంగా జీవిస్తున్నాము ,అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియవరుస్తున్నాను అని తెలిపారు. ప్రజా రక్షణ కోసం, సమాజ శ్రేయస్సు కోసం,విధి నిర్వహణే ధ్యేయంగా సంఘవిద్రోహ శక్తుల అణచివేతలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు అశ్రునివాళులు అర్పించి,వారు చేసిన త్యాగాలను స్మరించుకుని, వారి స్ఫూర్తితో ప్రజా రక్షణకై పాటుపడతామని కార్యక్రమానికి హాజరైన అతిధులు,పోలీస్ అధికారులు,ప్రముఖులు,ప్రజలు మరియు విద్యార్థిని విద్యార్థులు ప్రతినబునారు.ఈ కార్యక్రమంలో ,జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ ,అదనపు ఎస్పీ లు, డిఎస్పీలు,సీఐలు,ఎస్సైలు,పోలీస్ సిబ్బంది,ప్రజలు,విద్యార్థిని - విద్యార్థులు ఔత్సాహికులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్నాం: ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణంలోని 10 వ వార్డులో గడపగడపకు- మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నిర్వహించారుఈకార్యక్రమంలో భా గంగా శాసనసభ్యులు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ ప థకాల క్యాలెండర్ ను అందజేస్తూ - ప్రభుత్వ పనితీరును వివరించారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి గడపలోను సంక్షేమం ఆనందం వెల్లివి రస్తోందని , ప్రజల ఆశీస్సులే ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న బలం అని చెప్పారు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు , సంక్షేమ పథకాల పట్ల ప్రతి గడపలో 100 శాతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు ,ప్రతి ఇంట మహిళలు గడిచిన మూడేళ్లలో మా ఇంటికిరూ.ల క్ష ల్లో లబ్ధి చేకూరిందని చెబుతున్నారన్నారు , అవినీతి కి తావు లేకుండా పారదర్శకంగా పథకాలు అందిస్తు న్నామని , దాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు పనికి మాలిన మాటలతో బురద చల్లుతున్నాయని మం డి పడ్డారు , ప్రజలందరికీ అన్ని విధాలుగా మేలు చేస్తు న్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మనసారా దీవించా లని కోరారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ క మిషనర్ ,ఏఈ , కౌన్సిల్ మరియు కో ఆప్షన్ సభ్యు లు, సచివాలయ సిబ్బంది -వాలంటీర్లు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీచింగ్ అట్ రైట్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రాం



ఏర్పేడు మండలం ఆమందూరు ఎంపీపీ స్కూల్ నందు జరిగిన టీచింగ్ అట్ రైట్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో విద్యార్థుల స్థాయిని బట్టి సరి అయిన సమయంలో తగిన బోధన అందించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు అని మండల విద్యాశాఖ అధికారిని ప్రేమలత గారు అన్నారు టీచింగ్ అట్ రైట్ లెవెల్ నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం ని ఆమందూరు ప్రాథమిక పాఠశాలలో ఆమె ప్రారంభించారు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంఈఓ ప్రేమలత గారు మాట్లాడుతూ మూడు నాలుగు ఐదు తరగతుల బోధించి ఉపాధ్యాయులకు నాలుగు రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు నాణ్యమైన విద్యాబోధన లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ సూర్యనారాయణ గారు జి ఈశ్వర్ గారు పి వాసుదేవులు గారు మొదలగు ఉపాధ్యాయులు మరియు సిఆర్పిలు న్నారు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళి



తిరువూరు, ప్రజా పాలన ప్రతినిధి: తిరువూరు పోలీసు స్టేషన్లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రుద్రరాజు భీమరాజు ఆధ్వర్యంలో ఘనంగా అమరవీరులకు నివాళులు అర్పించారు. అమరవీరులను స్మరించుకుంటు పోలీసు స్టేషన్ నుండి ర్యాలీగా బయలుదేరి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని ఫ్యాక్టరీ సెంటర్లో మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఎస్సైలు దుర్గాప్రసాద్,సతీష్,కిషోర్,పోలీసు సిబ్బంది, మరియు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు

## పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిన బాపట్ల జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు



బాపట్ల జిల్లా ప్రజాపాలన అక్టోబర్: 21: అమరులైన పోలీసుల కుటుంబాలకు అండగా నిలవాలి: రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మంత్రివర్యులు మెరుగ నాగార్జున విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: జిల్లా కలెక్టర్ శ్రీ విజయ్ కృష్ణన్ ఐ.ఎ.ఎన్.దేశ, రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణలో(01.09.2021 నుండి 31.08.2022) ప్రాణ త్యాగాలు చేసిన 264 మంది పోలీసులకు ఘన నివాళి: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఈరోజు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపియస్ గారి పర్యవేక్షణలో స్మృతి పెరేడ్ ను బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ప్రాంగణం నందు ఏర్పాటు చేయగా, ముఖ్య అతిధిగా గౌరవ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మంత్రివర్యులు శ్రీ మెరుగ నాగార్జున , విశిష్ట అతిథిగా ఎమ్.ఎల్.సి శ్రీమతి పోతుల సునీత , గౌరవ అతిధిగా జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ్ కృష్ణన్ ఐ.ఏ.ఎస్ , అడిషనల్ ఎస్పీ పి.మహేష్ , మరియు జిల్లాలోని ఇతర ఉన్నతాధికారులు పాల్గొని పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పూలమాల ఉంచి రెండు నిమిషాల మౌనం పాటించి అమరవీరులకు ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ మేరుగ నాగార్జున గారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న ఒడిదుడుకులను తట్టుకుంటూ, అసమాన్య పరిస్థితులను సరి చేసే వ్యవస్థ పోలీస్ వ్యవస్థని, భారత దేశంలో ఎక్కడ అవాంఛనీయ కార్యకలాపాలు జరగకుండా ప్రముఖ పాత్రపోషిస్తున్న పోలీస్ ఉద్యోగ నిర్వహణలో ప్రాణాల సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించి ప్రాణాలు కోల్పోయిన వారిని జ్ఞాపకానికి తెచ్చుకోవడం తద్వారా విధుల్లో ఉన్నవారికి ప్రేరణగా ఉ ంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూనిఫామ్ వేసుకున్న రోజు నుంచి పోలీస్ సిబ్బంది ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కోసం ప్రాణత్యాగం చేయడానికి కూడా వెనుకాడకుండా ఉద్యోగం చేస్తారని, ఇంత గొప్ప ఉద్యోగం చేస్తున్నా పోలీస్ సిబ్బంది అందరికీ ధన్యవాదాలు అని, పోలీసు విధులు గురించి ప్రజలకు వివరిస్తామని జిల్లా ఎస్పీ , తెలియపర్చినారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు తో పాటుగా బాపట్ల సబ్ డివిజన్ ఎస్డిపిఓ ఏ. శ్రీనివాసరావు గారు, చీరాల సబ్ డివిజన్ ఎస్డిపిఓ పి.శ్రీకాంత్ గారు, ఎస్సీ %ఐ% ఎస్టీ సెల్ డి.ఎస్.పి ఏ.వి.రమణ గారు, బాపట్ల జిల్లా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ జి.రవీందర్ గారు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి గారు, జిల్లా %వాదీ% ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్ గారు, ఏ.ఆర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్ గారు, ఎల్. మన్మధరావు మరియు బాపట్ల జిల్లా పోలీస్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఊడిమూడి గ్రామ సచివాలయం వద్ద ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రక్రియను ప్రారంభించిన ఎమ్మెల్యే కోండేటి



పి. గన్నవరం: అక్టోబర్ 21,ప్రజాపాలన ప్రతినిధి. పి .గన్నవరం నియోజకవర్గం పి.గన్నవరం మండల ఊడిమూడి గ్రామ సచివాలయం వద్ద ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రక్రియను శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏ పీ ప్రభుత్వం ,ద్వారా మన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి , ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ఈ నెల 21 శుక్రవారం నుంచి అందుబాటులో ఉ ంటూ , ఒక్కో క్లినిక్ పరిధిలో 2 వేల మందికి సేవలు అందిస్తారు.గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏపీ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది అని. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అనే ఈ పక్రియ అందుబాటులోకి తీసుకొస్తూ.. విలేజ్ క్లినిక్స్ లో 24 గంటలపాటు వైద్య సేవలు ఈ రోజు నుంచిఅందుబాటులో ఉండనున్నాయి.మొత్తం ఏపీలో 100032 వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ,వైయస్ ఆర్ హెల్త్ క్లినిక్ ల ఏర్పాటుతో క్లినిక్ పరిధిలో 2 వేల మందికి వైద్య సేవలు అందించడమే, వైయస్ ఆర్ హెల్త్ క్లినిక్ ముఖ్య ఉద్దేశం అనీశాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టిబాబు సోదరుడు మరియు నియోజకవర్గ పార్టీ నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, మామిడికుదురు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మరియు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,సొసైటీ చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లెక్సీ బ్యానర్ల యజమానులతో సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ జయరామ్



నందిగామ అక్టోబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ బ్యానర్లను నవంబర్ నెల నుంచి నిషేధం విధించిన నేపథ్యంలో పట్టణ కమిషనర్ జ యరాం బ్యానర్లు వేసే యజమానులుతో ఒక సమా వేశం నిర్వహించారు ఈ సమావేశంలో భాగంగా ఆ యన మాట్లాడుతూ నవంబర్ నెల నుంచి ప్లాస్టిక్ బ్యానర్ లను నిషేధించాలని గుడ్డతో చేసిన బ్యానర్ల ను ఉపయోగించాలని వారికి తెలిపారు ఈ కార్యక్ర మంలో కార్యాలయ సిబ్బంది టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## బాబాయిని బలి తీసుకొని గుండెపోటుగా చిత్రీకరించి ఓట్లు కోసం జగన్ రెడ్డి డ్రామాలాడుతున్నాడు

**తెలుగుదేశం పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 21 (ప్రజా పాలన ప్రతినిధి): గొడ్డలిపోటుతో బాబాయ్ ని బలితీసుకొని, గుండెపోటుగా చిత్రీకరించి, ఓట్లకోసం డ్రామాలాడిన జగన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక అధికారదుర్వినియోగంతో వివేకాహత్యకేసు విచారణకు మోకాలడ్డారు.కేసువిచారణలో రాష్ట్రప్రభుత్వ తీరుని తప్పుపట్టిన సుప్రీంవ్యాఖ్యలపై, ముఖ్యమంత్రికి సిగ్గుంటే తక్షణమే తనపదవికి రాజీనామాచేయాలని పల్నాడు జిల్లా అధ్యక్షులు వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు శుక్రవారం విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు మాట్లాడుతు వివేకాకుమార్తె సునీత సుప్రీంకోర్టులో వేసిన పిల్ లోని అంశాలతో సీబీఐ ఏకీభవించడంపై ముఖ్యమంత్రి ఏంచెబుతారు? ఏపీప్రభుత్వం వివేకాహత్యకేసుని నీరుగార్చడానికి చేసిన ప్రయత్నాలను సీబీఐ సుప్రీంకోర్టుకి నివేదించాక కూడా జగన్ రెడ్డి స్పందించడా? వివేకానందరెడ్డిని అతికిరాతకంగా చంపించిన జగన్ రెడ్డి, హత్యను చంద్రబాబు, లోకేశ్ లకు ఆపాదించి, ఎన్నికల్లో లబ్ధిపొందడానికి చేయాల్సిన నీతిమాలిన పనులన్నీ చేశారని అన్నారు.విజయసాయిరెడ్డిసహా, మరికొందరు జగన్ రెడ్డికి హత్యతో సంబంధమేలేదన్నట్టుగా కట్టు కథలు చెప్పారని, హత్యకేసువిచారణలో సుప్రీంకోర్టుతాజాగా చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడేమి సమాధానం చెబుతారని అన్నారు.సొంతబాబాయ్ ని గొడ్డలిపోటుతో అడ్డుతొలగించిన జగన్ రెడ్డి, ఎన్నికల్లో లబ్ది పొందడానికి దాన్ని చంద్రబాబుగారికి, లోకేశ్ లకు అంటగట్టాలని చూశాడు. సీబీఐ విచారణను అడ్డుకునే క్రమంలో ఆ విభాగానికి చెందిన అడిషనల్ ఎస్పీపై ఏపీపోలీసులు తప్పుడు కేసులుపెట్టడం హత్యకేసులోని ముద్దాయిలతో ప్రభుత్వకుమ్మక్కుకు నిదర్శనంకాదా?వివేకాహత్యకేసులో అసలు ముద్దాయిలను పట్టుకోవాలన్న ,చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి ఉంటే, తక్షణమే ఆయన తనపదవి నుంచి వైదొలిగి, సీబీఐకి సహకరించాలని డిమాండ్ చేశారు.

## నిద్రపోతున్న అధికారులారా ఈ రోడ్డును కాస్త పట్టించుకోండి అయ్యా అంటున్న తిరువూరు ప్రజలు



ప్రజాపాలన ప్రతినిధి: తిరువూరు లో బస్టాండ్ అవుట్ గేట్ నుండి సూర్య రెస్టారంట్ కు వెళ్లే దారి పరిస్థితి చాలా దారుణంగా వుంది,ఈ రోడ్డులో బస్సు మరియు లారీలు ఎక్కువగా తిరుగుతున్నాయి అలాంటి పరిస్థితుల్లో ఈ రోడ్డు ఎలా అధ్వానంగా తయారయ్యిందో చూడండి స్కూల్ పిల్లలు కాలేజీ పిల్లలు ఈ రోడ్లో వెళ్లడం ద్వారా యాక్సిడెంట్లు కు గురి అయ్యే ప్రమాదాలు జరిగే పరిస్తితి ఉంది కాబట్టి వెంటనే ఈ రోడ్డుని వేయించాలని కనెక్టింగ్ రాడ్డు విరిగి లారి గొతులో ఇరుక్కుపోయింది. మెయిన్ ఇంటర్లింక్ రోడ్డు అవ్వటం వలన నగర ప్రజలు స్కూల్, కాలేజీ స్టూడెంట్స్ ఇబ్బంది పడుతున్నారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఈ రోడ్ వెయ్యాలని రోడ్ ఇరువైపుల డ్రైన్లను కట్టాలని స్థానిక ప్రజలు నిద్రపోతున్న అధికారులారా ఈ రోడ్డును కాస్త పట్టించుకోండి అయ్యా అంటు ఈ రోడ్డుని అధికారులు వెంటనే పరిశీలించి వేయాల్సిందిగా గ్రామస్తులు వాహనదారులు వాపోతున్నారు.

## పలువురి తెదేపా నేతలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



నందిగామ అక్టోబర్ 21ప్రజాపాలన ప్రతినిధి: జగ్గయ్య పేట నియోజకవర్గం నందిగామ మండలం దాములూ రు గ్రామానికి చెందిన ముువ్వా రాణి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్నశ్రీరాం తాత య్య వారి గృహానికి వెళ్లి ఆమెను పరామర్శించిన అ నంతరం గాదెల నరసింహారావుని మర్యాదపూర్వ కంగా కలిశారు. అదేవిధంగా నందిగామ మండలం కొణతమాత్మకూరు గ్రామానికి చెందిన రాయపూడి సురేష్, మన్నేపల్లి రోశయ్య, దుండిగాల అనంత రా ములు, రామడుగు నాగాచారి, మేడా చంద్రశేఖర్ ప్ర సాద్ లు వీరందరూ ఈ మధ్య కాలంలో అనారోగ్యం తో బాధపడుతూ శస్త్ర చికిత్స అనంతరం డిశ్చార్జ్ అ యిన విషయం తెలుసుకున్న టీడీపీ జాతీయ కోశా ధికారి %ఐ% మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాత య్య ఈ రోజు వారి గృహాలకు వెళ్ళి వారిని పరామ ర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నా రుఈ కార్యక్రమంలో తోట నాగమల్లేశ్వరరావు, జవ్వా జి భాస్కరరావు, ప్రభుదాస్, సురగాని భాస్కర్, గాదెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



ప్రజాపాలన న్యూస్ ఏర్పేడు ప్రతినిధి.మేర్లపాక గ్రామంలో టాటా హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఉచితంగా క్యాన్సర్,బీపీ షుగర్, ఫివర్స్,మొదలగు వ్యాధులకు సంబంధించి వైద్యం అందించారు.వైద్యశిబిరం లో మేర్లపాక గ్రామ సర్పంచ్ %ఎ%. గంగాధర్ గారు,బట్టి.మస్తాన్,వార్డు మెంబర్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది

## వలస కార్మికులు పరిస్థితి దుర్భరం

**పార్స్. (పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గద్దె రత్న శ్రీ**



వలస కార్మికులు జీవన విధానం దుర్భరం గా ఉంటుందని పార్స్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గద్దె రత్న శ్రీ అవేదన వ్యక్తం చేశారు.ఆమె కర్ణాటక లోని బెంగుళూరు లో శుక్రవారం నాడు జరిగిన ఒక ప్రవేటు కార్యక్రమము లో లివలస కార్మికులు - వారి జీవన విధానంలి అనే అంశం పై ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.వలస కూలీలు పొట్ట కూటి కోసం అనేక రాష్ట్రాల నుంచి వేరే రాష్ట్రా లకు జీవన బృతి కోసం వస్తారని ఆమె తెలిపారు.వారికి ఒక అడ్రస్ కానీ,ఒక ఆధార్ కార్డు,రేషన్ కార్డు లాంటి వి కానీ ఎలాంటి సౌకర్యాలు ఉండవని ఆమె తెలిపారు. వారు పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వారి పరిస్థితి ఇంకా దారుణంగా ఉంటుందని ఆమె తెలిపారు.దేశ వ్యాప్తంగా లక్షలాది ప్రజలు వలస కార్మికులు గా ఉన్నారని ఆమె పేర్కొన్నారు.ఆంధ్ర నుంచి తమిళనాడుకు,తమిళనాడు నుంచి ఉత్తరప్రదేశ్ కు,ఉత్తర ప్రదేశ్ నుంచి ఆంధ్రా కు,బీహార్ నుంచి తెలంగాణకు ఇలా వలస కూలీలు తమ జీవన విధానం కోసం వేల మైళ్ళు ప్రయాణం చేస్తారని ఆమె తెలిపారు.వీరికి స్వచ్ఛంద సంస్థలు, సొసైటీలు మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రత్న శ్రీ తెలియచేశారు.

## జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి



కడప, ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 21:కడపలో జరిగిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పూసల సంఘం 166/2015రాష్ట్ర అధ్యక్షులు కంభం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంధ్రప్రదేశ్ లో కొన్ని లక్షల్లో నివసిస్తున్న పూసలకులస్థులు రాజకీయంగా , సామాజికంగా , ఆర్థికంగా , విద్య , ఉద్యోగ రంగాలలో వెనుకబడి,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంచారజాతులగా గుర్తించిన పూసలకులాన్ని ఎస్ టి జాబితాలో కలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీజగన్మోహన్ రెడ్డి పాదయాత్ర లోఇచ్చిన హామీ ప్రకారం అసెంబ్లీ లో తీర్మానం చేయాలని రాష్ట్ర పూసల కుల నాయకుల డిమాండ్ .ను నెరవేర్చాలన్నారురాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లడుతూ జగన్ పూసల కులానికి న్యాయం చేస్తారని ఆశాభావం తెలియజేశారు.

## పెదపారుపూడి మండలం పులవర్తి గూడెం వద్ద ఆర్టీసీ బస్సులో దగ్నం తృటిలో తప్పిన పెను ప్రమాదం



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 21: కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం పెదపాడు మండలంలో జరిగిన ఆర్టీసీ బస్సులో ఒక్కసారిగా చెలరేగిన మంటలు. విజయవాడ నుండి గుడివాడ వస్తున్న ఆర్టీసీ బస్సు.పులవర్తి గూడెం సమీపంలో ఉన్నట్లుండి బస్సులో ఒక్కసారిగా చెలరేగిన భారీ మంటలు.ప్రమాద సమయంలో సుమారు ప్రయాణిస్తున్న 40 మంది ప్రయాణికులు.భారీగా మంటలు రావడంతో భయాందోళన వ్యక్తం చేసిన ప్రయాణికులు.బస్సు సాంకేతిక లోకం కారణంగానే మంటలు చెలరేగి ఉంటాయంటున్న ప్రయాణికులు.

## ఫలించిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కృషి..



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి అక్టోబర్ 21: తూర్పుగోదావరి జిల్లా గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఆర్థోపెడిక్ సర్జన్ గా పనిచేసిన డా.ప్రదీప్ సుందర్ ఇటీవల అనపర్తి బదిలీ అయ్యారు. అరుదైన సర్జరీలు సైతం గోకవారంలోనే నిర్వహిస్తూ ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో ,సేవలపై మరింత నమ్మకాన్ని,భారోసాని పెంచుతూ ప్రజలతో మమేకం అవుతూ అందరినీ బంధువు అయ్యాడు డా.ప్రదీప్ సుందర్.ఆయన రాకతో ఓపీ పెరిగి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిత్యం రద్దీతో కార్పొరేట్ ఆసుపత్రిని తలపించేది.ఆయన బదిలీతో రోగులు అసౌకర్యానికి గురవుతున్నారని ప్రజలనుంచి వినతులు రావడంతో రంగంలోకి దినా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు.ఇటీవల డీసీహెచ్ఎస్ కలెక్టర్ నీ ఇతర ఉన్నతాధికారులను స్వయంగా కలిసిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ప్రజల వినతులను,డా.ప్రదీప్ సుందర్ నీ అవసరాన్ని వివరించి వినతిపత్రం అందించారు. పరిస్థితులనీ అధికారులు పెద్ద మనసుతో స్పందించి డా.ప్రదీప్ సుందర్ వారంలో కనీసం రెండు రోజు లైనా వారి సేవలు గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఫలితంగా నేడు డీ సీ హెచ్ఎస్ డా.ప్రదీప్ సుందర్ వారానికి రెండ్రోజులు గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలందించేలా ఉత్తర్వులు జారీ చేశారు.పెద్ద మనసుతో స్పందించిన డీసీహెచ్ఎస్,కలెక్టర్ కి ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా ప్రతినిధులు, సమస్యలపై తక్షణం స్పందిస్తూ పరిష్కరిస్తున్న ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కు పలువురు అభినందనలతో తెలిపారు

## రంప యర్రంపాలెం లో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 21: గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామము నందు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం లాంఛనప్రాయముగా ట్రయిల్ రన్ గా ప్రారంభించబడినది. ఈ కార్యక్రమంలో సంచార వాహనాన్ని ఎం పీ పీ.సుంకర శ్రీవల్లి వీరబాబు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.యర్రంపాలెం గ్రామము నుండి పలు రాజకీయ ప్రముఖులు ,గ్రామ పెద్దలు, వైద్య ఆరోగ్యశాఖ టీం మెంబెర్స్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రజలకు చేరువలో క్షేత్ర స్థాయి నుండి ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలయ్యేలా ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రారంభించినదని ప్రతీ ఒక్కరు ఈ సేవలు ఉపయోగించుకోవాలని పలువురు మాట్లాడారు.వైద్యాధికారి తో పాటు టెలిమెడిసిన్ సౌకర్యం,జిల్లా స్థాయిలో టెలి హబ్ ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్ ద్వారా ఈ సేవలను ఉపయోగించు కోవచ్చునని తెలిపారు.మరియు దీనిద్వారా 14 రకాల టెస్టులు,67 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాధర్,డా.సమీకుమార్,ఎమ్.ఎల్.హెచ్.సతీష్,గ్రామ సర్పంచ్ బాదంపూడి. హర్షిత ప్రకాష్,ఎం.పి.పి.సుంకర శ్రీవల్లి వీరబాబు, ఎంపీటీసీ.పాటి నాగమణి రాంబాబు ,మాజీ సర్పంచ్ కర్రి.శివరామకృష్ణ,డి. ఉప సర్పంచి ధర్మరాజు తొట్ట సత్యనారాయణ, ఏ.వెంకటేశ్వరరావు, తలారి.కాటం స్వామి,పాటి.అప్పలరాజు ,కె.వీరబాబు, జి.బుల్లివెంకటేసులు,పి.రమణ, జి.వెంకటరమణరామకృష్ణ, వైద్య శాఖ సిబ్బంది సి.హెచ్.ఓ.మెరికృప, ఎమ్.పి.హెచ్.ఈ. ఓ.రాయుడు,హెచ్.ఈ. శైలజ,హెచ్.ఎన్.అశోక్, హెచ్.వి. సుజాత, ఎమ్.ఎల్.హెచ్.గంగంపాలెం, అంగన్వాడీ సూపర్ వైజర్,హెచ్.ఎమ్.సాయిబాబా, ఏ.ఏన్.ఎమ్.విశ్వనాధం,హెల్త్ అసిస్టెంట్లు నాగేశ్వరావు, రమణ,పవన్,పూడి అప్పారావు,ఆశాలు,104 రాయుడు, పాల్గొన్నారు.

## పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి కోసమే జగనన్న పాలవెల్లు పథకం

**మండలంలో జగనన్న పాలవెల్లు కేంద్రాలను ప్రారంభించిన ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి**



కారంపూడి... అక్టోబర్21...ప్రజాపాలన... ప్రతినిధి :పడిరైతులకు గొప్పవరం జగనన్న పాలవెల్లు పథకం అని ఎంపీపీ మేకల. శారదశ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పేదకొదమగుండ్ల గ్రామంలో గ్రామసర్పంచ్ మేకపోతు. శ్రీనివాసరెడ్డి తో కలిసి ఎంపిపి పాలకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంపిపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలో 11గ్రామాలలో జగనన్న పాలవెల్లు కేంద్రాలు మంజూరు అయ్యాయని వీటిలో 10 కేంద్రాలను ప్రారంభించటం జరిగిందని అయన తెలిపారు. వేపకంపల్లి, పేదకొదమగుండ్ల, చినకొదమగుండ్ల, కాచవరం, చినగార్లపాడు, చింతపల్లి, పేటసన్నేగండ్ల, ఒప్పిచర్ల, మిరియాల, లక్ష్మిపురం, నరమాలపాడు గ్రామాలకు పాలవెల్లు కేంద్రాలు మంజూరు అయ్యాయని కాచవరం మినహా మిగిలిన అన్ని గ్రామాలలో ఈ పాలకేంద్రాలు పడి రైతులకు అందుబాటులోకి వచ్చాయని అయన తెలిపారు. ఈ కేంద్రాల వలన పడిరైతులకు అదనంగా ఐదు రూపాయలు లాభం వస్తుందని ప్రైవేట్ కేంద్రాల కంటే ఈ కేంద్రాలలో రైతులకు ఎక్కువ లాభదాయం సమకురతుందని అయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమూల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని ప్రభుత్వం నేరుగా పడిరైతుల నుండి పాలు కొనుగోలు చేస్తుందని పడిరైతులకు ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎంపిపి తెలిపారు. పడి రైతులకు అవసరమైన అన్ని అవసరాలను ప్రభుత్వం కల్పిస్తుందని ఈ కేంద్రాలలో సభ్యునిగా ఉన్నవారికి గేదెల కొనుగోలుకు అవసరమైన రుణసహాయాన్ని కూడా ప్రభుత్వం అందజేస్తుందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి. శ్రీనివాసరెడ్డి, పంచాయతీ విస్తరణ అధికారి సత్యప్రసాద్, వైఎస్ఆర్ వెలుగు పథకం మాచర్ల ఏరియా కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, మండల పశువైద్య అధికారి వెంకటేశ్వర్లు, రూట్ ఇంచార్జి కడప. శ్రీనివాసరావు, ఏపిఓ ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి ఎస్ విరామరాజు, విఆర్ఓ హరినాయక్, మండలంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాలకు ఆసరాగా చేయూత పథకం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, అక్టోబర్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతి కుటుంబానికి మహిళలే మహారాణులని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు కూడా ఆదాయం చేకూర్చే విధంగా చేయూత పథకాన్ని అమలు చేస్తూ కుటుంబాలకు ఆసరాగా చేయూత పథకాన్ని తీర్చిదిద్దారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భీమవరం మండలంలోని ఎల్.వి.ఎన్ పురం గ్రామంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ పాల్గొని ఇంటింటికి వెళ్లి గత మూడు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిని వివరించారు. ప్రజలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటికి అక్కడికక్కడే పరిష్కారం చూపేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడానికి నవరత్న పథకాలతోపాటు చేయూత పథకాన్ని కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తూ ప్రతిఏటా లబ్ధిదారులకు రూ.18 వేల 750 ను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతా నాగబాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తాసిల్దార్ వై రవికుమార్, పలు శాఖల జేఈలు శశి కుమార్, శ్రీనివాస్, నరసయ్య, కనకారావు, ఎంపీటీసీ వీరవల్లి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు పెచేటి పవన్ కుమార్, కుడిపూడి సత్యనారాయణ, గౌంతి శ్రీనివాస్, బొక్కా మందులు, ఇల్ల రాంబాబు, కొల్లి శ్రీనివాస్, రామాయణం వనమరాజు, కండిబోయిన బాబురావు, అల్లూరి రవిరాజు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఊడిమూడి గ్రామంలో కలిసిలి లిసంక్షేమ పథకాలు వివరించిన ఎమ్మెల్యే కొండేటి, జిల్లా జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణు



పి. గన్నవరం:అక్టోబర్ 21 ప్రజాపాలన ప్రతినిధి:ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు.మరియు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జెడ్పీ చైర్మన్ విప్పత్తి వేణుగోపాలరావు లు అన్నారు.ఈ రోజు శుక్రవారం పి. గన్నవరం మండలం ఊడిమూడి గ్రామంలో 3వ రోజు గడప -గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతున్నదని విప్పర్తి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో , ఏఏ వర్గాలకు, చెందుతున్నాయో, ఏమాత్రం చెందుతున్న అన్న అంశంపై లిఎమ్మెల్యే చిట్టిబాబులి ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు. మరి య్నెక్క కుటుంబము వద్ద చైర్మన్ వేణుగోపాలరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్ పై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధి దృష్టిలో పయనిస్తున్నారన్నారు.ఎమ్మెల్యే కొండేటి మరియొక చోట మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న, ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్రానికి మూడు రాజధాని లు ఏర్పాటు చేయడంలో ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని, తద్వారా రాష్ట్ర రాజధాని మూడు విధాలుగా ఉంటే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి వీలుగా మూడు రాజధానుల ఏర్పాటు హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే కొండేటి చెప్పుకొచ్చారు.

## సీఎం నివాసానికి కూతవేటు దూరంలో బెల్ట్ షాప్ నిర్వాహకుడు కత్తులతో వీరంగం



గుంటూరు జిల్లా:తాడేపల్లి కత్తుల పేట లో బెల్ట్ షావ్ నిర్వహిస్తున్న ఓ కుటుంబాన్ని మా ఇంటి పక్కన మద్యం అమ్మొద్దు మరో చోట అమ్ముకోండి అన్నందుకు సుబ్బారావు అనే వ్యక్తిని నిర్ధాక్షణంగా కత్తితో పొడిచిన బెల్ట్ షాపు నిర్వాహకులు సుబ్బారావు శ్రీనివాసరావు. నా భర్తని కత్తులతో పొడిచారని పోలీస్ స్టేషన్ కి వెళ్తే ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు భార్య.పోలీసుల నిర్లక్ష్యం వల్లే నా భర్త కత్తిపోట్లు గురయ్యాడని ఆరోపించిన సుబ్బారావు భార్య. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుబ్బారావు.

## లాడ్జి హాస్పటల్గా మార్చిన పర్మిషన్లు




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 21: వివాన్ హాస్పటల్ గుడివాడ పట్టణంలో మున్సిపల్ పార్క్ ఎదురుగా కూతవేటు దూరంలో లాడ్జి అండ్ బ్యాంక్ బ్యాంకు ఎటిఎం ఉన్న పాత భవనం ఇలాంటి ప్రదేశాలును హాస్పటల్ గా మార్చడానికి పర్మిషన్ ఇచ్చింది ఎవరు ,.హాస్పటల్ పెట్టాలంటే కొన్ని పరిమితులు కొన్ని నిబంధనలు ఉండాలి,నిబంధన లేని వాటి పై అధికారులు చర్యలు తీసుకున్నారా, లేదా, ప్రజల్లో అనేక అనుమానాలు. రోడ్డుపై వాహనాలు నిలిపివేత ట్రాఫిక్ అంతరాయం అంబులెన్స్ పేరుతో రోడ్డుపై పార్కింగ్ హాస్పటల్ పరిధి ఎమర్జెన్సీ టైం లో అంబులెన్స్ తిరిగే మార్గాలు కలిగి ఉండాలి నిబంధనలకు విరుద్ధంగా హాస్పటల్ పర్మిషన్లు చూసి చూడనట్టు వ్యవహారిస్తున్న గుడివాడ లో ప్రభుత్వ అధికారులు.....?

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో అమ్రిత సాయి విద్యార్థుల ప్రతిభ



కంచికచర్ల అక్టోబర్ 21 ప్రజాపాలనప్రతినిధి:మండల పరిధిలోని పరిటాల సమీపంలోని గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రో కబడ్డీ లీగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల సెక్రటరీ %డ% కర స్పాండెంట్ శ్రీ కె. రామ్మోహన రావు శుక్రవారం ఒక ప్ర కటనలో తెలిపారు ఈ సందర్భంగా రామ్మోహన్ రా వు మాట్లాడుతూ ఇటీవల కే.యల్ యూనివర్సిటీ లో సామ్యాక్ - 22 పేరు తో నిర్వహించిన నేషనల్ లెవెల్ టెక్నో మేనేజ్మెంట్ ఫెస్ట్ లో ప్రో కబడ్డీ పోటీలలో అమ్రి త సాయి కళాశాల కబడ్డీ జట్టు అత్యుత్తమ ప్రతిభ క నబరిచి రెండవ స్థానం కైవసం చేసుకుంది. జాతీయ స్థాయి లో జరిగిన ఈ పోటీలలో మొత్తం 16 జట్లు త లపడగా అమ్రిత సాయి కబడ్డీ జట్టు ఫైనల్ మ్యాచ్ లో మంచి ప్రదర్శన చేసి ప్రో కబడ్డీ లీగ్ లో రన్నర్స్ గా నిలిచింది. ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న విద్యా ర్థులకు టోర్నీ నిర్వాహకులు ప్రశంస పత్రాలు , షీల్డ్స్ తో పాటు నగదు బహుమతులను అంద చేసారు.ఈ సందర్భం గా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అమ్రిత సాయి కబడ్డీ జట్టు విద్యార్థులను, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె .రామ్మోహన రావు సీఈఓకె. సాయి మనోజ్, ప్రిన్సిపాల్ ఎం . శశిధర్, అకాడమిక్ డైరెక్టర్ పి.చిరంజీవి,ఫిజికల్ డైరెక్టర్స్ పి .శ్రీనివాస రా వు, శివరామ కృష్ణ ల తో పాటు అధ్యాపకులు అభి నందించారు.

## కాపులలో చైతన్యం రావాలి

**కారంపూడి సభలో విఎంఆర్ ఫౌండేషన్ అధినేత వంగవీటి నరేంద్ర**



కారంపూడి...అక్టోబర్21...ప్రజాపాలన.. ప్రతినిధి..: పట్టణంలోని నరసరావుపేట రోడ్ లో ఆంజనేయ ఫంక్షన్ హాల్ లో వి ఎం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 75 అడుగుల భారీ వంగవీటి మోహన రంగా విగ్రహం చిలకలూరిపేట గుంటూరు బైపాస్ లో ఏర్పాటు చేస్తున్నామని ప్రతి కాపు సంఘం నాయకులు చేయూతనివ్వాలని శుక్రవారం కాపు సంఘం నేతలను కోరారు అనంతరం వంగవీటి నరేంద్ర మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా వారు భౌతికంగా మన మధ్య లేకపోయినా కోట్ల హృదయాల్లో స్ఫూర్తిని నింపుతూ మన మధ్యనే బ్రతికే ఉన్నారని చనిపోయి 34 సంవత్సరాలు గడిచిన కూడా ప్రజాదరణతో 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారివల్లే అధికారంలోకి వచ్చిన వాళ్ళు కానీ వారు వల్ల లబ్ధి పొందిన వాళ్ల కానీ ఆత్మగౌరం పేరుతో శృతి వనంలో 75 అడుగుల విగ్రహం ఏర్పాటుచేసి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం గాని మనందరం సహాయపడాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాపు నాయకులు బండారు వీరేశ్వర రావు కిల్లా కాశీ విశ్వనాథం నూనె శ్రీనివాసరావు ఎస్ఎంకె నాయుడు (అఖిల భారతి చిరంజీవి యువత ప్రెసిడెంట్) బొమ్మన హనుమయ్య కిల్లా బ్రహ్మనాయుడు మొహమాటం శివ బాబు తదితర కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# యశోద యాక్షన్ చాలా స్పెషల్



సమంత అభిమానులతో పాటు ప్రతి ఒక్కరు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం 'యశోద'. ఈ సినిమాకు సంబంధించిన చిత్రీకరణ పూర్తి అయ్యి విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా గ్రాఫిక్స్ వర్క్ ఆలస్యం అయిన కారణంగా విడుదల తేదీని వాయిదా వేయడం జరిగింది. తాజాగా కొత్త విడుదల తేదీని ప్రకటించడంతో సామ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నవంబర్ 11వ తారీకున విడుదలకు సిద్ధం అవ్వబోతున్నట్లుగా మేకర్స్ ప్రకటించడంతో పాటు మెల్ల మెల్లగా ప్రమోషన్ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కేవలం తెలుగు లో మాత్రమే ఈ సినిమా విడుదల కావడం లేదు. సౌత్ లో అన్ని భాషలు మరియు హిందీలో కూడా విడుదల అవ్వబోతున్న నేపథ్యంలో కాస్త ముందుగానే ప్రమోషన్ కార్యక్రమాలు షురూ చేయబోతున్నారు. ఇక ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాల గురించి చాలా ప్రత్యేకంగా చెప్పుకుంటారంటూ యూనిట్ సభ్యులు నమ్మకంగా ఉన్నారు. సినిమా విడుదల అయిన తర్వాత సమంత నటన మరియు యాక్షన్ సీన్స్ గురించి మాట్లాడుకునే విధంగా ఉంటాయని అంటున్నారు. దేశ వ్యాప్తంగా మంచి పాపులారిటీని దక్కించుకునే సినిమా గా యశోద ఉంటుందని అంటున్నారు. ఈ సినిమా కోసం హాలీవుడ్ సినిమాలకు వర్క్ చేసిన ప్రముఖ యాక్షన్ కొరియోగ్రఫర్ యానిక్ బెన్ వద్ద ట్రైనింగ్ ను తీసుకుంది.

# కన్నడ భామ లక్కు ఇప్పటికైనా మారేనా?



కన్నడ సినిమా ప్రస్తుతం యావత్ దేశ వ్యాప్తంగా రీసౌండ్ ఇస్తూ సంచలనం సృష్టిస్తోంది. కేజీఎఫ్ వంటి సంచలన సినిమా తరువాత కన్నడచిత్ర పరిశ్రమ వైపు యావత్ ఇండియా ఆశ్చర్యంగా చూస్తున్న విషయం తెలిసిందే. కేజీఎఫ్ అందించిన కాన్ఫిడెన్స్ తో కన్నడ నుంచి విడుదలౌతున్న సినిమాలు ఇప్పుడు మరింత హాట్ టాపిక్ గా మారుతున్నాయి. రీసెంట్ గా విడుదలైన కాంతార ఊహించని విధంగా మౌత్ టాక్ లో రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటికే వరల్డ్ వైడ్ గా కన్నడ వెర్షన్ వంద కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది. తెలుగులోనూ అదే హవాని కొనసాగిస్తూ ట్రేడ్ వర్గాలని టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ లని సైతం విస్మయానికి గురిచేస్తోంది. తెలుగులో ఇప్పటికే ఈ మూవీ రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి చిన్న సినిమాల్లో తిరుగులేని రికార్డుని సొంతం చేసుకుంది. ఐదు రోజుల్లో వరల్డ్ వైడ్ గా రూ. 22 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి స్టిల్ అదే ఊపుతో ముందుకు సాగుతోంది. ఇదిలా వుంటే ప్రస్తుతం కన్నడ ఇండస్ట్రీ టాక్ ఆఫ్ ది ఇండియాగా మారిన నేపథ్యంలో కన్నడ సోయగం కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టికి టాలీవుడ్ లో క్రేజీ ఆఫర్లు దక్కేనా అనే చర్చ మొదలైంది. కేజీఎఫ్ చాప్టర్ 1 కేజీఎఫ్ చాప్టర్ 2లతో శ్రీనిధి శెట్టి దేశ వ్యాప్తంగా భారీ క్రేజ్ని సొంతం చేసుకుంది. అయితే ఆ క్రేజ్ ని క్యాష్ చేసుకోవడంలో మాత్రం దారుణంగా విఫలమవుతున్నట్టుగా తెలుస్తోంది. దీనికి కారణం ఆమె పీఆర్ టీమ్ అని కామెంట్ లు వినిపిస్తున్నాయి. కేజీఎఫ్ క్రేజ్ తో విక్రమ్ తో కలిసి నటించిన కోబ్రా ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయింది. అంతే కాకుండా తన వద్దకు వచ్చిన వారిని శ్రీనిధి శెట్టి భారీగా పారితోషికం డిమాండ్ చేస్తోందని ఆ కారణంగానే తను క్రేజీ ఆఫర్లని సొంతం చేసుకోలేకపోతోందని పీఆర్ టీమ్ కూడా వీక్ గా వుండటంతో తనకు దక్కాల్సిన అవకాశాలు కూడా దక్కడం లేదని అంటున్నారు. కన్నడ ఫిల్మ్ కాంతార తెలుగులో రికార్డు స్థాయి విజయాన్ని సాధిస్తూ భారీ వసూళ్లని రాబడుతున్న వేళ టాలీవుడ్ లో కన్నడ స్టార్స్ కి మంచి డిమాండ్ పెరుగుతోంది. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకుని శ్రీనిధిశెట్టి తెలుగులో తన లక్కుని ఇప్పటికైనా మార్చుకుంటుందా? అన్నది వేచి చూడాల్సిందే.

# సూపర్ స్టార్ కూతురు చీర కట్టులో సూపరో సూపర్



బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ కూతురు సుహాన ఖాన్ హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెల్సిందే. చాలా రోజులుగా ఆమె సినిమా కోసం అభిమానులు వెయిట్ చేస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కి ఏ స్థాయిలో ఫాలోయింగ్ సోషల్ మీడియా లో ఉంటుందో అదే స్థాయిలో సుహాన ఖాన్ కి కూడా ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక స్టార్ కిడ్ అన్నట్లుగా కాకుండా సుహాన ఖాన్ హీరోయిన్ గా సొంత ప్రతిభ తో ఎంట్రీ ఇవ్వాలని ఆశ పడుతోంది. అందుకు సంబంధించిన ప్రయత్నాలు ఈమె చేస్తోంది. కాస్త ఎక్కువగా ఈమె కష్టపడుతున్నట్లుగా తాజాగా ఫోటోలు వీడియోలు చూస్తూ ఉంటే అర్థం అవుతోంది. తాజాగా మనీష్ మల్హోత్రా ఇచ్చిన దీపావళి పార్టీ లో సుహానా ఖాన్ పాల్గొంది. ఎంతో మంది ప్రముఖులు పాల్గొన్న ఈ పార్టీ లో సుహాన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాంప్రదాయ చీర కట్టు లో మరింత అందంగా సుహాన ఖాన్ కనిపిస్తుంది అంటూ అభిమానులతో పాటు సోషల్ మీడియాలో జనాలు ఈమె వీడియో గురించి.. ఫోటోల గురించి చర్చించుకుంటున్నారు. హీరోయిన్ గా సుహానా ఖాన్ ఈ ఏడాది కాకున్నా వచ్చే ఏడాది ఆ తర్వాత ఏడాది అయినా ఎంట్రీ ఇవ్వడం కన్ఫర్మ్. అయితే తాజాగా చీర కట్టులో చూసిన తర్వాత బాబోయ్ ఇంకా ఆగలేం.. ఇంకా ఎప్పుడు ఈమె ప్రేక్షకుల ముందుకు హీరోయిన్ గా వస్తుందా అంటూ చర్చ మొదలు అయ్యింది. చీర కట్టు లో క్లీ వేజ్ షో తో పాటు నడుము అందం సూపరో సూపర్ అంటూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మందే ఉన్నారు.

# లైగర్ బ్యూటీ కొత్త ప్రేమలో పడిందా..?



బాలీవుడ్ యంగ్ హాట్ బ్యూటీ అనన్య పాండే ఇండస్ట్రీలో అడుగు పెట్టి కొన్నాళ్లు అయినా కాకుండానే అప్పుడే ప్రేమలో పడటం.. విఫలం అవ్వడం మళ్లీ ప్రేమలో పడటం చకచక జరిగి పోయినట్లుగా తాజా పరిణామాలు చూస్తూ ఉంటే అనిపిస్తుందని బాలీవుడ్ మీడియా వర్గాల వారు మాట్లాడుకుంటు న్నారు. లైగర్ తో సౌత్ లో ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు విజయ్ దేవరకొండ కు జోడీగా నటించి మంచి గుర్తింపు దక్కించుకుందని చెప్పుకోవచ్చు. లైగర్ సినిమా విడుదల సమయం లోనే ఈ అమ్మడి యొక్క లవ్ స్టోరీ గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. ఇషాన్ కట్టర్ తో ఈమె ప్రేమలో పడటం.. కొన్నాళ్లకే ఇద్దరి మధ్య విభేదాలు రావడం జరిగింది. ఇద్దరు కూడా తాము విడిపోయాం అన్నట్లు గా చెప్పేశారు. ఇషాన్ తాను పూర్తి గా కెరీర్ పై దృష్టి పెట్టాలని భావిస్తున్న ట్లుగా చెప్పుకొచ్చాడు. ఇక అనన్య పాండే కూడా తాను ప్రేమలో మోసపోయాను అంటూ ఆ మధ్య ఆవేదన వ్యక్తం చేస్తూ పలు టాక్ షో ల్లో కామెంట్స్ చేసింది. ఆ మధ్య ఆధిత్య రాయ్ కపూర్ తో ఈ అమ్మడు ప్రేమలో ఉన్నట్లుగా వార్తలు వచ్చాయి. ఆ విషయాన్ని అనన్య కూడా అనధికారికంగా కన్ఫర్మ్ చేసింది. తాజాగా మనీష్ మల్హోత్ర దీపావళి పార్టీ లో వీరిద్దరు కలిసి కనిపించారు. కలిసి హాజరు అవ్వడంతో పాటు కలిసి పార్టీలో తెగ ముచ్చట్లు పెట్టుకున్నట్లుగా పాల్గొన్న వారు అంటున్నారు. నేహా దుపియా షేర్ చేసిన ఒక సెల్ఫీ లో దూరాన వీరిద్దరు కలిసి ఏదో సీరియస్ గా మాట్లాడుకుంటు న్నట్లుగా కూడా చూడవచ్చు. మొత్తానికి వీరిద్దరు ప్రేమలో పడ్డారు అనేది క్లారిటీ వచ్చిందని బాలీవుడ్ వర్గాల వారు అంటున్నారు. ఆధిత్య రాయ్ కపూర్ మరియు అనన్య పాండే జోడీ చక్కగా ఉంటుందని చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం అనన్య చేస్తున్న సినిమాలతో కంటే ఇలాంటి వార్తలతోనే ఎక్కువగా మీడియాలో ఉంటుంది.

# లెజెండ్" ఓటిటి రిలీజ్ పై క్లారిటీ ఇచ్చిన హీరో.!




రీసెంట్ గా పాన్ ఇండియా సినిమా దగ్గర మంచి అటెన్షన్ ని కనబరిచిన చిత్రం "ది లెజెండ్" వ్యాపార వేత్త లెజెండ్ శరవణన్ హీరోగా ఊర్వశి రౌటేలా హీరోయిన్ గా జేడీ – జెర్రీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం భారీ బడ్జెట్ తో తెరకెక్కి రిలీజ్ అయ్యింది. మరి థియేటర్స్ లో ఓ రేంజ్ లో సందడి చేసిన ఈ చిత్రం ఓటిటి రిలీజ్ కి సంబంధించి ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ తెలుస్తుంది. ఈ సినిమా ఓటిటి రిలీజ్ కి హీరో శరవణన్ అయితే ఎలాంటి ఆసక్తి చూపించట్లేదట. నిజానికి ఏ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ కి కూడా ఈ సినిమా ఇచ్చే ఉద్దేశంలో తాను లేనట్టుగా సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. దీనితో అయితే లెజెండ్ ఓటిటి రిలీజ్ లేదని కన్ఫర్మ్ అయ్యింది. ఇక ఈ చిత్రంలో అయితే భారీ తారాగణం నాజర్, వివేక్ తదితరులు నటించగా స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హరీష్ జై రాజ్ స్టైలిష్ మ్యూజిక్ కంపోజ్ చేసాడు. అలాగే నిర్మాతగా కూడా హీరోనే నిర్మించారు.

# చరణ్ రవితేజ... మెగా మూవీ బ్యాడ్ సెంటిమెంట్



మెగాస్టార్ చిరంజీవి 154వ సినిమాలో రవితేజ ఏదో చిన్న గెస్ట్ రోల్ అంటూ ఇన్నాళ్లు మెగా ఫ్యాన్స్ అనుకున్నారు. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం సినిమాలో చిన్న రోల్ ఏమీ కాదని.. రవితేజ పాత్ర చాలా పెద్దగానే ఉంటుంది అంటూ చిత్ర యూనిట్ సభ్యులు తాజాగా లీక్ ఇచ్చారు. దాదాపుగా సినిమా రన్ టైమ్ లో రవితేజ 35 శాతం రన్ టైమ్ లో స్క్రీన్ పై కనిపించబోతున్నట్లుగా పేర్కొన్నారు. ఈ విషయం రవితేజ ఫ్యాన్స్ కి సంతోషాన్ని కలిగిస్తు ఉన్నా కొందరు మెగా ఫ్యాన్స్ మాత్రం బ్యాడ్ సెంటిమెంట్ ను గురించి ఆలోచిస్తున్నారు. చిరంజీవి గత చిత్రం గాడ్ ఫాదర్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది కానీ అంతకు ముందు సినిమా ఆచార్య తీవ్రంగా నిరాశ పరిచిన విషయం తెల్సిందే. ఇప్పుడు అదే విషయం మెగా ఫ్యాన్స్ లో కంగారును కలిగిస్తోంది. ఆచార్య సినిమా లో చిరంజీవి తో పాటు రామ్ చరణ్ కనిపించాడు. రామ్ చరణ్ పాత్ర కూడా కాస్త ఎక్కువగానే ఉంది. కాస్త అటు ఇటుగా వాల్తేరు వీరన్న సినిమాలో కూడా ఆచార్య లో రామ్ చరణ్ ఎంత సమయం కనిపించాడో రవితేజ అంత సమయం కనిపించడం కన్ఫర్మ్ అయ్యింది. చిరంజీవి సినిమా లో మరో హీరో నటించడం అనేది ఒక బ్యాడ్ సెంటిమెంట్ మాదిరిగా అవుతుందని... ఈ సినిమాలో రవితేజ మరింత సమయం కనిపించడం వల్ల ఆచార్య ఫలితం పునరావృతం అవుతుందేమో అంటూ కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఉంటే.. కచ్చితంగా ఆచార్య సినిమా కు దీనికి సంబంధం లేదని కొందరు అంటున్నారు. గాడ్ ఫాదర్ ను మించిన సక్సెస్ ను ఈ సినిమా దక్కించుకుంటుందనే నమ్మకంను మెగా ఫ్యాన్స్ లో మెజార్టీ శాతం మంది నమ్ముతున్నారు. దీపావళి సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ కోసం ఈ సినిమా ఫస్ట్ లుక్ మరియు టైటిల్ ను రివీల్ చేయబోతున్న విషయం తెల్సిందే. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ సినిమాలో శృతి హాసన్ హీరోయిన్ గా నటించిన విషయం తెల్సిందే.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com